

తెలంగాణ

ప్రతి వార్త సంచలనం



హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 264 గురువారం 29 అక్టోబర్ 2026 పేజీలు : 8 వెల : 2/-

స్పెయిన్‌లో ఘోర రైలు ప్రమాదం..

రెండు హైస్పీడ్ రైళ్లు ఢీ, 46 మంది దుర్మరణం

టోలెడో ప్రావిన్స్‌లోని ఉర్దా స్టేషన్ సమీపంలో ఈ ఘటన
ప్రమాద సమయంలో రైళ్లలో 544 మంది ప్రయాణికులు
మాడ్రిడ్-అండలూసియా మార్గంలో రైళ్ల రాకపోకలు పూర్తిగా నిలిపివేత



2

భారత పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్‌కు యూఏఈలో అరుదైన గౌరవం

'ఫస్ట్ క్లాస్ ఆర్డర్ ఆఫ్ జాయెద్ II' పురస్కారంతో సత్కరించిన ప్రభుత్వం
విమానంలో అత్యవసర పరిస్థితిని ధైర్యంగా ఎదుర్కొని ప్రయాణికులను కాపాడినందుకు గుర్తింపు
తీవ్రంగా గాయపడినా కాక్‌పిట్ డోర్ తెరిచి పెను ప్రమాదాన్ని నివారించిన కెప్టెన్

2



'ఏఐ సాక్షమ్' కార్యక్రమాన్ని ప్రారంభించిన మల్లు భట్టి విక్రమార్క



ఏఐతో ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే ఏఐ వినియోగ లక్ష్యమని పేర్కొన్నారు. 'ఏఐ సాక్షమ్' ప్రారంభోత్సవంలో భట్టి విక్రమార్క బుధవారం పాల్గొని, మాట్లాడారు. – మిగతా2లో

ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి సమస్య రావద్దు..

నీటి నాణ్యత పై రాజీ పడొద్దని అధికారులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఎంసీఆర్ హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో ఎన్‌టీపీలు, ట్రీటెడ్ వాటర్ పై సీఎం బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన, మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, టీజీఎస్‌పీడీసీఎల్ ఎండీ జితేశ్ వి. పాటిల్, కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి రవి, సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ముకుందరెడ్డి హాజరయ్యారు. – మిగతా2లో



రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన నడుస్తోంది: కాంగ్రెస్ సర్కార్ పై హరీశ్ రావు ధ్వజం

మూసీ ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లకుండా బీఆర్ఎస్ నేతలను నిర్బంధించారన్న హరీశ్
కరవుతో అల్లాడుతున్న రైతులను ఆదుకోవడం చేతకాని ప్రభుత్వమని విమర్శ
ప్రతిపక్షాల గొంతును ఎంతకాలం అణచివేస్తారని ప్రశ్న

2



దొడ్డు వడ్లకూ డిమాండ్.. మద్దతు ధరను మించి కొనుగోళ్లు



2

దొడ్డు రకం ధాన్యానికి గతంలో ఎన్నిడు లేనివిధంగా డిమాండ్ వస్తుంది. పదేళ్లుగా దొడ్డు రకం ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో రైతులు అమ్ముకునేవారు. బహి రంగ మార్కెట్‌లో పెద్దగా ధర పలుకపోగా రైతులు ఐకేపీ, సహకార సంఘాల కొనుగోలు కేంద్రంలో అమ్ముకొని మద్దతు ధర పొందే వారు. మద్దతు ధరకు రెండు నుంచి మూడు వందల తక్కువ ధరకు మిల్లర్లు ప్రైవేట్‌గా కొనుగోలు చేసేవారు.

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలి



ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని తెలంగాణ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఉపాధి పనులు ప్రారంభించాలని సూచించారు. ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ రూపొందించిన జలసిరి వీడియోను మంత్రి సీతక్క బుధవారం ఆవిష్కరించారు.

– మిగతా2లో

కరవు మండలాల జాబితా అశాస్త్రీయమన్న బండి సంజయ్



2

కరీంనగర్ పార్లమెంట్ పరిధికి తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపణ
35 శాతం వర్షపాతం లోటు ఉన్న మండలాలను కూడా విస్మరించారని ఆగ్రహం

ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి సమస్య రావద్దు..

ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన, మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, జల మండలి ఎండీ అశోక్ రెడ్డి, టీజీఎస్పీడీసీఎల్ ఎండీ జితేశ్ వి. పాటిల్, కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి రవి, సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ముకుందరెడ్డి హాజరయ్యారు. ట్రీటెడ్ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లో ఏఐ టెక్నాలజీని వినియోగించాలని మార్గనిర్దేశం చేశారు.

స్పెషల్ ఆఫీసర్‌ను నియమించాలి..

ప్రతి ప్లాంట్ దగ్గర స్పెషల్ ఆఫీసర్‌ను నియమించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ ప్లాంట్లను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేయాలని సూచించారు. ఈ ప్లాంట్ల పై హైడ్రా మానిటరింగ్ ఉండాలని దిశానిర్దేశం చేశారు. ఔటర్ రింగ్ రోడ్డుతో పాటు ఇతర ప్రాంతాల్లో ల్యాండ్‌స్కేప్‌లు, రోడ్ క్లీనింగ్‌కు ట్రీటెడ్ వాటర్‌ను మాత్రమే వాడాలని సూచించారు. సెక్రటేరియట్, సీఎం కార్యాలయం ల్యాండ్‌స్కేప్‌లతో పాటు పబ్లిక్ పార్కుల్లో కూడా ట్రీటెడ్ వాటర్‌ను వినియోగించాలని నిర్దేశించారు. రైల్వే డిపార్ట్‌మెంట్‌తో పాటు మెట్రో రైల్‌ను కూడా ఈ పరిధిలోకి తీసుకురావాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఇతర అవసరాల కోసం వందశాతం ట్రీటెడ్ వాటర్‌ను వాడాల్సిందేనని.. దీన్ని తప్పనిసరి చేయాలని ఆదేశించారు.

ట్రీటెడ్ వాటర్ ట్యాంకర్లను ట్రాక్ చేయాలి..

ట్రీటెడ్ వాటర్ ట్యాంకర్లను ట్రాక్ చేయాలని.. దీని పై విస్తృత ప్రచారం కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ వాటర్ కోసం టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రీటెడ్ వాటర్‌నే వినియోగించాలని.. భవన నిర్మాణ అనుమతుల సమయంలోనే ఈ నిబంధనను విధించాలని మార్గనిర్దేశం చేశారు. ట్రీటెడ్ వాటర్ ప్లాంట్లను సోలార్ పవర్‌తో నడిపే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. ప్రైవేట్ ఎస్‌టీపీలను ప్రోత్సహించాలని పేర్కొన్నారు.

నీటి సరఫరా పై నిరంతరం పర్యవేక్షించాలి..

డేటా సెంటర్లకు కూడా ట్రీటెడ్ వాటర్‌ను అందించాలని ముఖ్యమంత్రి సూచించారు. నవంబర్ 1వ తేదీ నుంచి డిసెంబర్ వరకు ఆదేశాలు అమలయ్యేలా చూడాలని ఆదేశించారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా చర్యలు ఉండాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని.. అధికారులు నిర్లక్ష్యంగా ఉండవద్దని హుకుం జారీ చేశారు. మంచి నీటి సరఫరా పై నిరంతరం పర్యవేక్షించాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన నడుస్తోంది: కాంగ్రెస్ సర్కార్ పై హరీశ్ రావు ధ్వజం

మూసీ నది ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణకు హాజరుకాకుండా బీఆర్ఎస్ నేతలను గృహనిర్బంధం చేశారని ఆ పార్టీ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎమర్జెన్సీ తరహా పాలన సాగిస్తూ, ప్రతిపక్షాల గొంతు నొక్కుతోందని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. హైదరాబాద్‌లోని వాలంతరిలో మూసీ ప్రాజెక్టు పై ప్రజాభిప్రాయ సేకరణ జరగాల్సి ఉంది. ఈ కార్యక్రమానికి హాజరుకావడానికి సిద్ధమైన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఆమె కుమారుడు కార్తీక్ రెడ్డిలను పోలీసులు శ్రీనగర్ కాలనీలోని వారి నివాసంలో గృహ నిర్బంధం చేశారు. తెల్లవారుజాము నుంచే వారి ఇంటి వద్ద భారీగా పోలీసులు మోహరించి, బయటకు రాకుండా అడ్డుకున్నారు. ఈ ఘటన పై హరీశ్ రావు ఎక్స్ వేదికగా స్పందించారు. "కరవుతో రైతులు అల్లాడుతుంటే ఆదుకోవడం చేతకాని ప్రభుత్వం, రూ. 1.50 లక్షల కోట్లతో మూసీ ప్రక్షాళన పేరుతో కమిషన్ల కోసం ప్రాజెక్టులు చేపడుతోంది" అని ఆరోపించారు. పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ, ప్రతిపక్షాల గొంతును ఎంతకాలం అణచివేస్తారని ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళన ముసుగులో జరుగుతున్న దోపిడీ యత్నాలను తెలంగాణ సమాజం తిప్పికొడుతుందని, కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతుందని హెచ్చరించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కూడా అరెస్టులను ఖండించారు. ఇది అప్రజాస్వామిక చర్య అని, మూసీ పరీవాహక ప్రాంత ప్రజలకు అండగా నిలుస్తున్నందుకే తమను అక్రమంగా నిర్బంధించారని ఆరోపించారు. గృహనిర్బంధంలో ఉన్న బీఆర్ఎస్ నేతలను తక్షణమే విడుదల చేయాలని పార్టీ తరఫున డిమాండ్ చేశారు.

కరవు మండలాల జాబితా అశాస్త్రీయమన్న బండి సంజయ్

తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన కరవు మండలాల జాబితాపై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ జాబితా అత్యంత అశాస్త్రీయంగా, పక్షపాత ధోరణితో ఉందని ఆయన ఆరోపించారు. కేవలం మొక్కుబడిగా ఈ జాబితాను తయారు చేశారని మండిపడ్డారు. ముఖ్యంగా కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గానికి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని బండి సంజయ్ అన్నారు. 35 శాతం వర్షపాతం లోటు ఉన్న మండలాలను కూడా జాబితాలో చేర్చకపోవడం ప్రభుత్వ ఉద్దేశాన్ని స్పష్టం చేస్తోందన్నారు. హుస్నాబాద్, వేములవాడ, సిరిసిల్ల, మానకొండూరు, చొప్పదండి, హుజూరాబాద్ నియోజకవర్గాల్లోని తీవ్ర కరవు పరిస్థితులు ప్రభుత్వానికి కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. పంట పొలాలు బీళ్లుగా మారినా, ప్రజలు తాగునీటి ఎద్దడితో అల్లాడుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. నష్టపరిహారం ఖర్చులు తప్పించుకోవాలనే ఉద్దేశంతోనే కరీంనగర్‌ను ఉద్దేశపూర్వకంగా విస్మరించారా? అని ఆయన నిలదీశారు. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి రైతులతో మాట్లాడితేనే కరవు తీవ్రత స్పష్టంగా తెలుస్తుందని సూచించారు. కరవు మండలాలను ఏ ప్రాతిపదికన, ఏ గణాంకాల ఆధారంగా గుర్తించారో తెలుపుతూ ప్రభుత్వం తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి మండలానికి వర్షపాతం లోటు, సాగు విస్తీర్ణం, పంట నష్టం, భూమిలో తేమ వంటి అంశాలను విడివిడిగా పరిశీలించి, అర్హులైన అన్ని మండలాలను జాబితాలో చేర్చాలని కోరారు. ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలను పక్కనపెట్టి, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని హితవు పలికారు. లేనిపక్షంలో రైతుల పక్షాన పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలి

ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ రూపొందించిన జలసిరి వీడియోను మంత్రి సీతక్క బుధవారం ఆవిష్కరించారు. అలాగే, గవర్నర్ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా రీఅపాయింట్ అయిన దాన కిషోర్‌ను అభినందించి, సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 12,516 గ్రామ పంచాయతీల్లో ఉపాధి పనులు ప్రారంభమ య్యాయని వెల్లడించారు. మిగిలిన 244 గ్రామ పంచాయతీల్లో వెంటనే పనులు ప్రారంభించాలని దిశానిర్దేశం చేశారు. అక్టోబరు 27వ తేదీన ఉపాధి పనులకు 3,97,788 మంది కూలీలు హాజరు కావడం రికార్డు అని తెలిపారు. ఇంకా కూలీల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందని వివరించారు.

పశువులకు మేత, తాగునీటి కొరత రాకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలి..

ప్రతి 40 మంది కూలీలకు ఒక మేట్‌ను నియమించాలని మంత్రి సీతక్క సూచించారు. నీటి సంరక్షణ, చెరువుల పునరుద్ధరణ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ఫామ్ పాండ్లు, ఇంకుడు గుంతలు, బోర్‌వెల్ రీచార్జ్ పనులను చేపట్టాలని సూచించారు. పశువులకు మేత, తాగునీటి కొరత రాకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని మార్గనిర్దేశం చేశారు. సర్పంచులు ఎప్పటికప్పుడు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ఎల్‌నినోను ఎదుర్కోవాలని సూచించారు. గ్రామాల్లో ఉపాధి కూలీలను మొబిలైజ్ చేయాలని పేర్కొన్నారు. మౌలిక వసతుల కల్పించేందుకు బడ్జెట్ ఉందని వెల్లడించారు. ఆ బడ్జెట్ ద్వారా మౌలిక వసతులు, అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దాలని తెలిపారు. అభివృద్ధి పనుల్లో వెనుకబడ్డ సర్పంచులు కార్యదర్శులు మండల అధికారుల మీద చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

కూలీలకు పనులు కల్పించాలి..

గ్రామాల అభివృద్ధి పనులు GPSAPలో నమోదు అవుతున్నాయని మంత్రి సీతక్క వివరించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లో కోటి 12 లక్షల రికార్డులను నమోదు చేశామని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధించిన సమగ్ర వివరాలు అందులో పొందుపరిచామని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఐటీడీఏ పీవోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కూలీలకు పనులు కల్పించాలి, చెక్ డ్యామ్‌లను నిర్మించాలని సూచించారు. అక్కడి భౌగోళిక జీవన పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని పనులను కల్పించాలని ఆదేశించారు. వలసలను నివారించే లక్ష్యంగా ఉపాధి పనులు కల్పించాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి ప్రజలకు.. ఎల్‌నినోను సమర్థవంతంగా ఎదుర్కోగలమనే భరోసా కల్పించాలని అన్నారు. ఉక్కు మహిళా ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా నవంబర్ 19వ తేదీన గ్రామ మహిళా సంఘ భవనాలను ప్రారంభిస్తామని.. అప్పటిలోగా ఆయా పనులు పూర్తి చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు.

స్పెయిన్‌లో ఘోర రైలు ప్రమాదం.. రెండు హైస్పీడ్ రైళ్లు ఢీ, 46 మంది దుర్మరణం

స్పెయిన్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. రెండు హైస్పీడ్ రైళ్లు ఒకదానికొకటి ఢీకొన్న ఘటనలో కనీసం 46 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో అనేక మంది గాయపడ్డారు. దేశంలోని టోలెడో ప్రావిన్స్‌లో బుధవారం ఉదయం ఈ ఘోర ప్రమాదం జరిగింది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని స్థానిక మీడియా వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. స్థానిక కాలమానం ప్రకారం, ఉదయం 8:54 గంటలకు ఉర్దా రైల్వే స్టేషన్ సమీపంలో ఈ దుర్ఘటన జరిగింది. ప్రభుత్వ రంగ సంస్థ రెన్‌ఫె కి చెందిన ఏవీఈ రైలు, ప్రైవేట్ సంస్థ ఐరియో కు చెందిన రైలు ఒకదానికొకటి బలంగా ఢీకొన్నాయి. ప్రమాద తీవ్రతకు ఐరియో రైలుకు చెందిన రెండు బోగీలు పట్టాలు తప్పి పక్కనే ఉన్న గట్టుపైకి పడిపోయాయి. సమాచారం అందుకున్న వెంటనే అత్యవసర సేవల సిబ్బంది, అగ్నిమాపక బృందాలు, పౌర రక్షణ విభాగాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నాయి. క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించేందుకు మూడు మెడికల్ హెలికాప్టర్లను సైతం రంగంలోకి దించారు. కాస్టిల్లా-లా మంచా ప్రాంతీయ ప్రభుత్వ ప్రతినిధి ఎస్తేర్ పడిల్లా వెల్లడించిన వివరాల ప్రకారం, ప్రమాదం జరిగిన సమయంలో రెండు రైళ్లలో కలిపి మొత్తం 544 మంది ప్రయాణికులు ఉన్నారు. ఐరియో రైలులో 146 మంది, రెన్‌ఫె రైలులో 397 మంది ప్రయాణిస్తున్నట్లు 'ఎల్ పైస్' అనే స్థానిక పత్రిక నివేదించింది. ప్రాథమిక అంచనాల ప్రకారం, రెన్‌ఫె ఏవీఈ రైలు ముందు వెళ్తున్న ఐరియో రైలును వెనుక నుంచి ఢీకొట్టి ఉండవచ్చని రవాణా మంత్రిత్వ శాఖ ప్రతినిధి తెలిపారు. అయితే, ప్రమాదానికి కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదని, దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు స్పష్టం చేశారు. ఈ ప్రమాదం కారణంగా మాడ్రిడ్-అండలూసియా మధ్య నడిచే హైస్పీడ్ రైల్వే కారిడార్‌లో రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. తమ అత్యవసర ప్రోటోకాల్స్‌ను యాక్టివేట్ చేశామని, అధికారులకు అన్ని విధాలా సహకరిస్తున్నా మని ఐరియో సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. అదేవిధంగా, మాడ్రిడ్, సియుడాడ్ రియల్, అండలూసియా మధ్య సేవలను నిలిపివేసినట్లు రెన్‌ఫె ప్రకటించింది. రైళ్ల సేవలు ఎప్పుడు పునరుద్ధరించబడతాయో స్పష్టత లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

'ఏఐ సాక్షమ్' కార్యక్రమాన్ని ప్రారంభించిన మల్లు భట్టి విక్రమార్క

'ఏఐ సాక్షమ్' ప్రారంభోత్సవంలో భట్టి విక్రమార్క బుధవారం పాల్గొని, మాట్లాడారు.ప్రభుత్వ కార్యాలయాల్లో పనుల వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించాలని దిశానిర్దేశం చేశారు. ఆయా కార్యాలయాల్లో ఆదా అయ్యే సమయాన్ని ప్రజలకు కేటాయించాలని సూచించారు.

కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి మారాలి..

రైతులు, పింఛనుదారులు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి మారాలని భట్టి విక్రమార్క తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్యం పెంపొందించేందుకే 'ఏఐ సాక్షమ్'ను వినియోగిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజాధనం వినియోగం, ప్రాజెక్టుల వ్యయాల విశ్లేషణకు ఏఐ ఉపయోగపడుతుందని వివరించారు. సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరుతున్నాయో, లేదో గుర్తించవచ్చని చెప్పుకొచ్చారు. విద్యుత్ డిమాండ్ అంచనా, పరికరాల లోపాల గుర్తింపులో ఏఐ కీలకంగా ఉపయోగపడుతుందని వెల్లడించారు.

ఏఐతో సమయం ఆదా..

ప్రభుత్వ ఉత్తర్వులు, నివేదికల తయారీలో ఏఐతో సమయం ఆదా అవుతుందని భట్టి విక్రమార్క తెలిపారు.ఏఐ ఇచ్చే సమాచారాన్ని అధికారులు తప్పనిసరిగా ధ్రువీకరించుకోవాలని సూచించారు.ప్రజల వ్యక్తిగత సమాచార భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని ఉద్ఘాటించారు. ఏఐ నిర్ణయాలపై మానవ పర్యవేక్షణ తప్పనిసరి అని చెప్పారు. ఏఐ వినియోగంలో తప్పులకు బాధ్యత వహించే వ్యక్తి ఎవరో స్పష్టత ఉండాలని అన్నారు. చిన్నస్థాయి ప్రయోగాల తర్వాతే ఏఐ వ్యవస్థల విస్తరణ చేపట్టాలని మార్గనిర్దేశం చేశారు. ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలే ఏఐ విజయానికి కొలమాన మని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

దొడ్డు వడ్లకూ డిమాండ్.. మద్దతు ధరను మించి కొనుగోళ్లు

బహిరంగ మార్కెట్‌లో పెద్దగా ధర పలుకపోగా రైతులు ఐకేపీ, సహకార సంఘాల కొనుగోలు కేంద్రంలో అమ్ముకొని మద్దతు ధర పొందే వారు. మద్దతు ధరకు రెండు నుంచి మూడు వందల తక్కువ ధరకు మిల్లర్లు ప్రైవేట్‌గా కొనుగోలు చేసేవారు. కాగా ఇప్పుడు సన్న వడ్లకు గిరాకీ బాగా పెరుగగా, దొడ్డు రకం వడ్లకు కూడా మద్దతు ధరకు మించి ప్రైవేట్‌గా వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. చొప్పదండి వ్యవసాయ మార్కెట్‌లో దొడ్డు రకం ధాన్యానికి సోమ, మంగళవారాల్లో గరిష్ఠ ధర క్వింటాలుకు 2,529 రూపాయలు పలి కింది. కనిష్ఠంగా 2400, సగటుగా ధర 2,500 రూపాయలు లభించింది.దీంతో రైతులు మార్కెట్‌కు ధాన్యాన్ని తీసుకు వస్తున్నారు.

హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

దసరా పండుగ తర్వాత కొనుగోళ్లు ప్రా రంభం కాగా ప్రతీ రోజు వెయ్యికిపైగా క్విం టాళ్ల దొడ్డు రకం ధాన్యాన్ని రైతులు మార్కెట్‌లో అమ్ముకుంటున్నారు. సోమవారం మా ర్కెట్‌లో 1,026 క్వింటాళ్ల ధాన్యం తూకం కాగా, మంగళవారం 1,118 క్వింటాళ్ల ధా న్యాన్ని రైతులు వ్యాపారులకు విక్రయించారు. గతంలో కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి ధాన్యం అమ్మడానికి పడరాని పాట్లు పడ్డ రైతులు ప్రైవేట్‌లో మద్దతుకు మించి ధర పలుకుతుం డడం, విక్రయించిన రోజునే నగదు చేతికి రావడంతో హర్షం చేస్తున్నారు. ప్రస్తుతం ఏ గ్రేడ్ ధాన్యానికి మద్దతు ధర 2,461, కామన్ గ్రేడ్ మద్దతు ధర 2,441 రూపాయలు ఉంది. గత యాసంగి సీజన్‌లో 95 శాతం ధాన్యాన్ని కామన్ గ్రేడ్ కింద కొనుగోలు కేంద్రాల నిర్వా హకులు కొనుగోలు చేయగా, వానాకాలంలో అంతకుమించి ధర పలకడం విశేషం. చొప్పదండి వ్యవసాయ మార్కెట్ ప్రస్తుతం దొడ్డు రకం ధాన్యంతో నిండిపోయింది.

భారత పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్‌కు యూఏఈలో అరుదైన గౌరవం

విమానంలో అత్యవసర పరిస్థితిని ఎదుర్కొని, అసామాన్య ధైర్యసాహసాలతో ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన భారత పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్, షైదుబాయ్ సిబ్బందిని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) ప్రభుత్వం అత్యున్నత పురస్కారంతో గౌరవించింది. విపత్కర పరిస్థితుల్లో వారి వృత్తి నైపుణ్యానికి గుర్తింపుగా 'ఫస్ట్ క్లాస్ ఆర్డర్ ఆఫ్ జాయెద్ II' పురస్కారాన్ని ప్రదానం చేసింది. యూఏఈ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ తరఫున దుబాయ్ క్రౌన్ ప్రిన్స్ షేక్ హమ్దాన్ బిన్ మొహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్ ఈ పురస్కారాలను అందజేశారు. అంతకుముందు యూఏఈ అధ్యక్షుడు, వైస్ ప్రెసిడెంట్ షేక్ మొహమ్మద్ బిన్ రషీద్ సమక్షంలో ఈ సిబ్బందిని ప్రత్యేకంగా కలుసుకుని అభినందించారు. ప్రయాణికుల భద్రతకే తమ దేశం ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని, సిబ్బంది ధైర్యం ప్రశంసనీయమని యూఏఈ నాయకత్వం కొనియాడింది.

ఏం జరిగిందంటే..

గత సెప్టెంబర్ 30న షైదుబాయ్ విమానంలో ఈ ఘటన చోటుచేసుకుంది. కాక్‌పిట్‌లో జరిగిన ఓ సంఘటనలో కెప్టెన్ స్మిత్ మచ్చర్ తీవ్రంగా గాయపడ్డారు. అయినప్పటికీ, ఆయన ధైర్యం కోల్పోకుండా ప్రాణాలకు తెగించి కాక్‌పిట్ డోర్‌ను తెరవగలిగారు. దీంతో సిబ్బంది, ప్రయాణికులు వెంటనే స్పందించి సహాయం అందించడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ వీరోచిత చర్యకు గాను స్మిత్ అంతర్జాతీయంగా హీరోగా నిలిచారు.

ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు

కెప్టెన్ స్మిత్ ధైర్యంపై ప్రపంచవ్యాప్తంగా ప్రశంసల వర్షం కురుస్తోంది. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆయన్ను హీరోగా అభివర్ణించగా, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఆయన సాహసాన్ని కొనియాడారు. తీవ్రంగా గాయపడినా కాక్‌పిట్ డోర్ తెరిచినందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ప్రశంసించారు. మరోవైపు, స్మిత్ గాయాల నుంచి కోలుకున్న తర్వాత ఆయనకు 'పౌర ధైర్యసాహస పురస్కారం' అందిస్తామని ఇజ్రాయెల్ ప్రకటించింది. అంతకుముందు అక్టోబర్ 3న ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కెప్టెన్ స్మిత్‌ను షేక్ హమ్దాన్ స్వయంగా పరామర్శించి, ఆయన ధైర్యాన్ని, బాధ్యతాయుత ప్రవర్తనను ప్రశంసించారు. "మానవ ప్రాణాల పట్ల అత్యున్నత శ్రద్ధ, ధైర్యాన్ని స్మిత్ ప్రదర్శించారు. దేశ నాయకత్వం తరఫున ఆయనకు మా పూర్తి అభినందనలు" అని హమ్దాన్ సోషల్ మీడియాలో పేర్కొన్నారు.

సంపాదకీయం

నాటి బీజేపీ విమర్శలే నేటి కాంగ్రెస్ నినాదాలా?



ఓట్ల చోరీపై ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని మనం తిప్పికొట్టాలి. విలేఖరుల సమావేశాలు, పాదయాత్రలు, పురప్రముఖులు, మేధావులు, యువత, విద్యార్థులతో భేటీలు నిర్వహించాలి' అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. రెండు రోజుల క్రితం బీజేపీ కీలక నేతల భేటీలో ఆయన చేసిన నిర్దేశమది. ఎన్నికల కమిషన్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు వీధి పోరాటాలు నిర్వహించిన ఎన్నో రోజులకు గానీ బీజేపీ అగ్రనేతలు పార్టీని దేశవ్యాప్తంగా కార్యాచరణకు పురిగొల్పకపోవడాన్ని బట్టి సమస్య తీవ్రతను అంచనా వేయడంలో కేంద్రం ఎంతో జాప్యం చేసినట్లే కనిపిస్తోంది. కాక్రోచ్ జనతా పార్టీ తలపెట్టిన నిరసన ప్రదర్శనలను అణచివేయడం, వారిని జైళ్లకు పంపడం, భయభ్రాంతులకు గురిచేయడంలో విజయవంతం కావచ్చు. సోషల్ మీడియాలో నిరసన ప్రదర్శనలు, విమర్శలు ప్రచారం కాకుండా అడ్డుకట్టలు వేయవచ్చు. కానీ రాజకీయ పార్టీలను మాట్లాడకుండా చేయడం అంత సులభం కాదు. జంతర్ మంతర్‌లో నిరసన తెలపడానికి వీలులేదని ఆదేశాలు జారీచేయవచ్చు కానీ ప్రవాహం తన దారిని తాను వెతుక్కున్నట్లు, నిరసన కూడా తన దారిని కూడా తాను వెతుక్కుంటుంది. నవరాత్రి ఉత్సవాలు ముగిశాయో లేదో కాంగ్రెస్ పార్టీ ఇక జాప్యం చేయకూడదన్నట్లుగా నవంబర్ 1న రామ్ లీలా మైదాన్‌లో భారీ ర్యాలీకి ఏర్పాట్లు చేసింది. దేశం నలుమూలల నుంచీ లక్షలాది కాంగ్రెస్ కార్యకర్తలు ఢిల్లీని ముంచెత్తనున్నారు. మరో వైపు రకరకాల శక్తులు వివిధ రాష్ట్రాల్లోనే కాదు, వివిధ దేశాల్లో కూడా ఎన్నికల కమిషన్‌కు వ్యతిరేకంగా ఊరేగింపులు కొనసాగిస్తున్నారు. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ అమెరికా, కెనడా, ఇంగ్లండ్, ఐర్లాండ్, జర్మనీ, స్పెయిన్, నెదర్లాండ్స్, జెక్, ఆస్ట్రేలియాలో కూడా ప్రవాస భారతీయ విద్యార్థికులు నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో బీజేపీ నేతలు జనంలోకి వెళ్లి, అసలు ఓట్ల చోరీయే జరగలేదని ప్రచారం చేయడం వల్ల ఎంత వరకు విజయం సాధించగలుగుతారు? ఇది చెప్పడం కష్టమే.ఎవరూ తమకు తాముగా సమస్యలను తెచ్చిపెట్టుకోలేరు. ఒక్కోసారి అతి ఆత్మవిశ్వాసం, లెక్కలేనితనం, అతిగా ఇతరులపై ఆధారపడడం మూలంగా సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోకపోవడం కూడా సమస్యలను తెచ్చిపెడుతుంది. ఇలాంటి స్వయంకృతాపరాధాలే కాదు, మన అదుపులోలేని విషయాలు కూడా మనకు సమస్యలు తెచ్చిపెడతాయి. అజేయ శక్తిగా భావించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీని కూడా ఇవాళ పరిపాలన, పార్టీ పరంగా మాత్రమే కాదు, అంతర్జాతీయ సమస్యలు కూడా చుట్టుముడుతున్నాయి. మోదీకి ఎదురవుతున్న సవాళ్లు, ఎదుర్కొంటున్న ఆరోపణలు ఆయన ప్రతిష్ఠకే కాదు, దేశ ప్రతిష్ఠకు కూడా సంబంధించినవి. ప్రతిపక్షాలదేముంది! అవి తాము అధికారంలోకి తిరిగి రావడానికి చేయాల్సిన పనులన్నీ చేస్తాయి. సమస్యలను తీవ్రంగా చిత్రిస్తాయి. ఏ ఆధారం దొరికినా నానా హంగామా సృష్టిస్తాయి. గతంలో బీజేపీ కూడా ఇలాగే చేసింది. ఎన్నికల కమిషన్ బీజేపీని గెలిపించేందుకు ప్రయత్నిస్తున్నదంటూ ఇప్పుడు కాంగ్రెస్ చేస్తున్న ఆందోళన మాదిరే గతంలో బీజేపీ కూడా కాంగ్రెస్ ఎన్నికల అక్రమాలకు పాల్పడుతున్నదంటూ ఆరోపణలు చేసింది.ప్రధానంగా 2009--11 సంవత్సరాల మధ్య బీజేపీ ప్రతిపక్షంగా ఉన్నప్పుడు ఈవీఎంల విశ్వసనీయతపై ఉధృతంగా రాజకీయ ప్రచారం చేసింది. 2009 ఎన్నికల ప్రచారంలో ఈవీఎంల విశ్వసనీయతపై బీజేపీ నేత లాల్ కృష్ణ ఆడ్వాణీ అనేక ప్రశ్నలు లేవనెత్తారు. జర్మనీ, అమెరికాలోనూ ఈవీఎంలు ఉపయోగించడం లేదన్నారు. 2010లో ఆనాటి రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు 'ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉంది' అంటూ ఒక పుస్తకమే రాశారు. దానికి ఆడ్వాణీ ముందుమాట రచించారు. మళ్లీ బ్యాలట్ పేపర్లను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ బీజేపీ అనేక విలేఖరుల సమావేశాలు నిర్వహించింది. ఈసీకి అనేకసార్లు విజ్ఞప్తి చేసింది. రాష్ట్రపతికి కూడా వినతిపత్రాలు సమర్పించింది.

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

-జనగామ మున్సిపల్ ఛైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్

(జనగామ అక్టోబర్ 28 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)

తెలంగాణ రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా జనగామ మున్సిపల్ ఛైర్‌పర్సన్ కడకంచి బాలమణి -- శ్రీనివాస్ మంత్రి కి ప్రత్యేకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా మంత్రి ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు కలగాలని, ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి విశేష సేవలందించాలని ఆకాంక్షించారు.

-జనగామ అభివృద్ధికి మంత్రి సహకారం అభినందనీయం

జనగామ పట్టణ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఇప్పటికే రూ. 25 కోట్ల నిధులు మంజూరు చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ఛైర్‌పర్సన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధులు పట్టణ అభివృద్ధికి మరింత ఊతమివ్వనున్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా జనగామ పట్టణంలో రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, మౌలిక సదుపాయాల అభివృద్ధి తది తర ప్రజావసరాలకు సంబంధించిన మరిన్ని పనులు చేపట్టేందుకు అదనపు నిధులు మంజూరు చేయాలని మంత్రి ని కోరారు. జనగామ పట్టణ అభివృద్ధిపై ఛైర్ పర్సన్ చేసిన విజ్ఞప్తికి మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆమె తెలిపారు.



-జనగామ ప్రగతే లక్ష్యం ప్రజల సంక్షేమమే ధ్యేయం!

జనగామ పట్టణాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని ఛైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తూ, ప్రభుత్వ సహకారంతో జనగామ పట్టణ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. జనగామ పట్టణ అభివృద్ధికి సహకరిస్తూ, అదనపు నిధుల మంజూరు పై సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి మరోసారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

తెడ్లం.ఆలోచన మృతికి శ్రద్ధాంజలి

ఎల్బీనగర్,అక్టోబర్ 28,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కీర్తిశేషులు కామ్రేడ్ సుంకం అచ్చాలు 1952- 57 నల్గొండ మాజీ పార్లమెంట్ సభ్యులు, కుమార్తె ఆలోచన 71 సంవత్సరాలు అనారోగ్యంతో నాగోల్ లోని సాయి నగర్ తన నివాసంలో మరణించారు, వారి పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలతో సిపిఐ తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలియజేశారు,వారి భర్త కీర్తి శేషులు టి.హరిప్రకాష్ రైల్వేలో పనిచేసి రిటైర్డ్ అయ్యారు వారి ఏకైక కూతురు వై.ఉషశ్రీ ప్రస్తుతం దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీలో ఆఫీస్ బేరర్ గా పనిచేస్తున్నారు. కుటుంబ సభ్యులు వివిధ సాంఘిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజల మధ్యనే జీవిస్తున్నారు అని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో మారపాక అనిల్ కుమార్ డీఎస్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బొడ్డుపల్లి కృష్ణ,రాష్ట్ర చేతివృత్తి సంఘాల సమాఖ్య రాష్ట్ర నాయకులు, ఉడుతల మల్లేష్ గౌడ్ బీసీ నాయకులు పాల్గొని పుష్పాంజలి ఘటించారు..



రైతాంగ సమస్యల పరిష్కారానికి ఈ నెల 30న'చలో ఆర్డీవో కార్యాలయం

-బీజేపీ నాయకులు బొక్క నరసింహారెడ్డి,అంజన్ కుమార్ యాదవ్ డిమాండ్

తెహెల్కా రంగారెడ్డి జిల్లా అక్టోబర్ 28ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:


కందుకూరు:రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 30వ తేదీన'చలో ఆర్డీవో కార్యాలయం' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బీజేపీ సంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు,మెదక్ జిల్లా ఇన్‌చార్జి బొక్క నరసింహారెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు అంజన్ కుమార్ యాదవ్ తెలిపారు.బుధవారం రైతుల సమస్యల పై రూపొందించిన వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ:-ప్రకృతి వైపరీత్యాల వల్ల ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం అందించాలని,కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఎకరాకు రూ. 15 వేల రైతుబంధు నిధులను సకాలంలో విడుదల చేయాలని డిమాండ్ చేశారు .రైతులకు బీమా సౌకర్యం కల్పించడంతో పాటు, కేంద్ర ప్రభుత్వ ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్రంలో ప్రతి పంటకు వర్తింపజేయాలని కోరారు. రైతుల పట్టా భూములను 22-ఏ జాబితా నుంచి తొలగించాలని ఆర్డీవోకు వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు.అలాగే రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, కనీసం 12 గంటల విద్యుత్ కూడా సరఫరా చేయలేకపోతోందని విమర్శించారు.రైతులకు నిరంతరాయంగా 24 గంటల విద్యుత్ అందించాలని కోరుతూ విద్యుత్ అధికారులకు వినతిపత్రం సమర్పిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి కందుకూరు మండల రైతులు,రైతు సంఘాల నాయకులు,బీజేపీ నాయకులు, కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, బ్యాంకు డైరెక్టర్లు,వార్డు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. వాల్ పోస్టర్ విడుదల కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకుడు పల్లె కృష్ణ గౌడ్,జిల్లా మీడియా కన్వీనర్ సాధన మల్లారెడ్డి,సీనియర్ నాయకుడు అంబర్ యాదగిరి,మండల ప్రధాన కార్యదర్శి గౌర ప్రభాకర్, సర్పంచులు బూర దిలీప్ గౌడ్,ఊటు మహేందర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



శేరి సతీష్ రెడ్డి చేతుల మీదుగా ఆర్లియా క్లినిక్ అండ్ ఫార్మసీ ఘన ప్రారంభోత్సవం

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 26

కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి గారు నూతన ఆర్లియా క్లినిక్ అండ్ ఫార్మసీని ప్రారంభించారు. డాక్టర్ రాంబాబు ఆహ్వానం మేరకు కెపిహెచ్బి కాలనీలోని టెంపుల్ బస్ స్టాప్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్లియా క్లినిక్ అండ్ ఫార్మసీని శేరి సతీష్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో నాణ్యమైన వైద్య సేవలు అందించడం ఎంతో అవసరమని, వైద్య రంగంలో సేవా దృక్పథంతో ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. నూతనంగా ప్రారంభమైన ఆర్లియా క్లినిక్ అండ్ ఫార్మసీ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ మంచి పేరు ప్రతిష్ఠలు సంపాదించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాంబాబు కి ప్రత్యేక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కూకట్‌పల్లి నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కోఆర్డినేటర్ మేకల మైకేల్, ఉమ్మడి కెపిహెచ్బి డివిజన్ మాజీ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్, కొమ్ము బాబు, శ్రీధర్ చారి, గిరి నాయుడు, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు కళ్యాణ్, వసంతనగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గా, నాగబాబు తదితర నాయకులు, మిత్రులు పాల్గొన్నారు. ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ఆర్లియా క్లినిక్ అండ్ ఫార్మసీ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాము.



ఏకలవ్య సంఘం రాష్ట్రవ్యాప్త మద్దతు కోరిన డా. ఆరిఫుద్దీన్ కల్వకుర్తి

-యువత సామాజిక సేవతో పాటు రాజకీయాల్లోకి రావాలి: కుతాడి కుమార్

హైదరాబాద్ తెహెల్కా న్యూస్:

హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి డా. ఎం.డి. ఆరిఫుద్దీన్ కల్వకుర్తి, ఏకలవ్య జాతీయ వైస్ చైర్మన్ మరియు ఏకలవ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ కుతాడి కుమార్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి తనకు సంపూర్ణ సహకారం, మద్దతు అందించాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా శ్రీ కుతాడి కుమార్ గారు మాట్లాడుతూ, సామాజిక సేవా దృక్పథం కలిగిన యువత రాజకీయాల్లోకి రావడం అవసర మని, ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ముం దుకు వచ్చే యువతకు తమ సంఘం ఎల్లప్పుడూ సహకారం అందిస్తుందని తెలిపారు. డా. ఆరిఫుద్దీన్ కల్వకుర్తిని మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తూ, తన మద్దతు తో పాటు సంఘం తరఫున రాష్ట్రవ్యాప్తంగా సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు డా. ఆరిఫుద్దీన్ పేర్కొ న్నారు. తనకు ఆశీర్వాదాలు, మద్దతు అందించిన శ్రీ కుతాడి కుమార్ గారికి డా. ఆరిఫుద్దీన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిరుద్యోగ పట్టభద్రులు, ఉద్యోగ అభ్యర్థులు, యువత సమస్యలను చట్టసభల్లో ప్రస్తావించి వాటి పరిష్కారానికి కృషి చేయాలనే లక్ష్యంతో తాను ముందుకు సాగుతున్నానని పేర్కొ న్నారు. హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ జిల్లాల పట్టభద్రులు తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించి, తమ ఓటు ద్వారా మద్దతు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వార్తను ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా ప్రతినిధులు కవర్ చేసి ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.ఈ సందర్భంగా మీడియా మిత్రులు, శ్రేయో భిలాషులు, పట్టభద్రులు అందిస్తున్న సహకారానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



జ్వరం, చలితో పాటు కడుపునొప్పా? నిర్లక్ష్యం చేయకండి!

-85 ఏళ్ల వృద్ధుడికి లాప్రోస్కోపిక్ పద్ధతిలో పిత్తాశయ శస్త్రచికిత్స

-మధుమేహం, అధిక రక్తపోటు ఉన్న రోగికి మలక్‌పేట్ యశోదాలో చికిత్స

కోదాడ, అక్టోబర్ 28: (తెహెల్కా న్యూస్)

తీవ్రమైన జ్వరం, చలి, కడుపునొప్పి, వికారంతో బాధపడుతున్న 85 ఏళ్ల వృద్ధుడికి మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు లాప రోస్కోపిక్ పద్ధతిలో పిత్తాశయ శస్త్రచికిత్స నిర్వహి ంచారు. చిలుకూరుకు చెందిన పి. పుల్లయ్యకు మధు మేహం, అధిక రక్తపోటు కూడా ఉండటంతో వైద్య, శస్త్రచికిత్స బృందాల సమన్వయంతో చికిత్స అందిం చారు. సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్ డా. గుత్తా శశిధర్ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించిన పరీక్షల్లో పిత్తాశయం బాగా ఉబ్బి, అందులో పెద్ద రాళ్లు ఉన్నట్లు గుర్తించారు. అల్ట్రాసౌండ్‌లో సుమారు 22 మిల్లీమీటర్ల రాయి కనిపించింది. తదుపరి స్కానింగ్‌ లో పిత్తాశయ గోడ మందపడటం, చుట్టుపక్కల కణజాలంలో వాపు నమోదైంది. స్కానింగ్‌తోనే క్యాన్సర్ సంబంధిత సమస్యను పూర్తిగా తోసిపుచ్చ లేకపోవడంతో కణజాల పరీక్ష అవసరమైంది. కన్స ల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డా. వెంకటేష్ శ్రీపతి జనరల్ అనస్తీషియా కింద లాపరోస్కోపిక్ కొలిసిస్టెక్టమీ నిర్వహించారు. శస్త్రచికిత్స సమయంలో పిత్తాశయానికి ఒమెంటమ్ అనే కొవ్వు కణజాలపు పొర, పెద్దపేగు భాగాలు దట్టంగా అతుక్కొని ఉండ టాన్ని గుర్తించి, జాగ్రత్తగా విడదీశారు. డా. గుత్తా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, రోగి అధిక వయస్సు, మధుమేహం, రక్తపోటు నేపథ్యంలో సమగ్ర వైద్య అంచనాతో చికిత్స అందించినట్లు తెలిపారు. రక్తంలో చక్కెర స్థాయిలు, మూత్రపిండాల పనితీరు, లవణాల స్థాయిలను పరిశీలించినట్లు వివరించారు. తదుపరి సంరక్షణలో మందులు క్రమం తప్పకుండా వాడటం, చక్కెర స్థాయిలను పర్యవేక్షించడం, పునఃపరీక్షలకు రావడం ముఖ్యమని పేర్కొన్నారు.డా. వెంకటేష్ శ్రీపతి మాట్లాడుతూ, పిత్తాశయానికి దట్టంగా ఉన్న ఒమెంటమ్, పెద్దపేగు అతుకులు శస్త్రచికిత్సను సంక ్లిష్టం చేశాయని తెలిపారు. లాపరోస్కోపిక్ పద్ధతిలో శస్త్రచికిత్స నిర్వహించామని, తొలగించిన కణజాల పరీక్షలో అక్యూట్ ఆన్ క్రానిక్ కొలిసిస్టైటిస్ నిర్ధారణ ైందని వివరించారు. దీర్ఘకాలిక పిత్తాశయ వాపుపై తాజాగా తీవ్రమైన వాపు ఏర్పడిందని, పరీక్షించిన కణజాలంలో క్యాన్సర్ ఆనవాళ్లు కనిపించలేదని పేర్కొ న్నారు. డిశ్చార్జ్ సమయంలో మందులతో పాటు రక ్తపరీక్షలు, కాలేయం, మూత్రపిండాల పనితీరు నివేది కలతో పునఃపరీక్షకు రావాలని సూచించారు. కడుపు నొప్పితో పాటు జ్వరం, చలి, వికారం ఉంటే నిర్లక్ష్యం చేయవద్దని ఆసుపత్రి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర సూచించారు. ముఖ్యంగా ఇతర ఆరోగ్య సమస్యలున్న వృద్ధులు సకాలంలో వైద్యులను సంప్రదించాలని పేర్కొన్నారు.



సర్వోత్తమ్ రెడ్డి గెలుపు కోసం ప ట్టభద్రులు కృషి చేయాలి

-పట్ట భద్రుల ఓటు నమోదుపై 23 వ వార్డులో కౌన్సిలర్ బర్రె పూజిత జహంగీర్ ఆధ్వర్యంలో అవగాహన.

తెహెల్కా న్యూస్ భువనగిరి 28-10-2026.

ఖమ్మం వరంగల్ నల్గొండ పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రె స్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్త మ్ రెడ్డి విజయానికి పార్టీ నాయ కులు,కార్యకర్తలు సమన్వయం తో కృషిచేయాలని బర్రెజహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ పిలు పునిచ్చారు. బుధవారం మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్‌తో కలిసి భువనగిరి పట్టణంలోని 23వ వార్డులో పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి ఓటు నమోదు ప్రక్రియపై అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన 2023 వరకు ఉత్తీర్ణ పొందిన ప్రతి గ్రాడ్యుయే ట్ తప్పనిసరిగా ఓటరుగా నమో దు చేసుకోవాలని కోరారు. విద్యావంతులు తమ ఓటు హక్కును నిర్లక్ష్యం చేయకుండా ప్రజా స్వామ్య బలోపేతానికి విని యోగించుకో వాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యా వంతులు, నిరుద్యోగులు, యువత సంక్షేమానికి ప్రాధా న్యం ఇస్తోందన్నారు. విద్యా రంగం పై అవగాహనతో పాటు ఇంటర్‌లో నే గోల ్డ్‌మెడల్ సాధించిన విద్యా వంతుడు,రాజకీయ కుటుంబ నేప థ్యం కలిగిన రాంరెడ్డి సర్వోత్త మ్ రెడ్డికి పట్ట భద్రులు అందగా నిలవాలని పిలుపునిచ్చారు. పట్ట భద్రుల ఓటే కీలకం సరైన నాయకత్వానికి మద్దతే లక్ష్యం అనే నినాదంతో ప్రతి అర్హుడి ఓటు నమోదు అయ్యేలా కాంగ్రె స్ శ్రేణులు క్షేత్రస్థాయిలో పనిచే యాలని ఆమె కోరారు. ఓటు నమోదు నుంచి ఎన్నికల వరకు సమ న్వయం తో ముందుకు సాగి సర్వోత్తమ్ రెడ్డి విజయా నికిబాట లు వేయాలని బర్రె పూజిత- జహంగీర్ అ న్నారు. ఈ కార్యక్రమంలో బండారు రవి వర్ధన్ ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ జిల్లా కమిటీ సభ్యులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు నోముల తరుణ్, ఉడుత దుర్గా ప్రసాద్, జంగిటి వ రుణ్ తేజ,బర్రె క్రాంతి,కడారి అనిల్, బోరిగాం రాధిక,గుడ్డెంకి మహే శ్వరి,బండెల రమ ణ, ఎడ్ల భార్గవి భూషపాక మమత,బర్రె మహేం దర్, గోపే బాబు,నాయిని బిట్టు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీలో చేరిన బొల్లేపల్లి సర్పంచ్ గోదా రమాదేవి శ్రీని వాస్ గౌడ్

తెహెల్కా న్యూస్ భువనగిరి 28-10-2026.

జిల్లా పార్టీ కార్యాలయంలో భువ నగిరి మండలం బొల్లేపల్లి సర్పం చ్ గోదా రమాదేవి శ్రీనివాస్ గౌడ్ ని బీఆర్ఆర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన భువన గిరి మాజీ శాసన సభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి.మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ. కేసీఆర్ నాయక త్వంలో జరిగిన అభివృద్ధిని,సం క్షేమ పథకాలను చూసి గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ వైపు ప్రజలు, నా యకులుఆకర్షితులవుతున్నారు. బొల్లేపల్లి అభివృద్ధికి, పార్టీ బలో పేతానికి ప్రతి ఒక్కరూ సైని కుల్లా పనిచేయాలనీ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ శాసన మండలి సభ్యులు కర్నె ప్రభాకర్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకు లు చింతల వెంకట ేశ్వర్ రెడ్డి మం డల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు మండల ప్రధాన కార్యద ర్శి నీల ఓంప్రకాశ్ గౌడ్ మాజీ జేపీటీసీ సందెల సుధాకర్ బొల్లే పల్లి అశోక్ వార్డ్ నెంబర్ మట్ట శీను ఈర్లపల్లి అనురాధ పిన్నపు రాలలింగమ్మ పిన్నపురాల గంగా ధర్ గొర్ల కవిత బొల్లెపల్లి లక్ష్మమ్మ పి సునీత మాజీ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి పకీరుద్దీన్మా మాజీవార్డ్ నెంబర్ గడ్డం అంజ య్య గోదా శ్రవణ్ కుమార్ కుమా ర్ సంఘం అధ్యక్షులు బిక్షపతి గౌడ సంఘం మాజీ అధ్యక్షులు గోద సత్యనారాయణ గోద యా దగిరి గోద సాయిలు పాండాల బాలయ్య బాణాల రామ చంద్రా రెడ్డి గుమ్మడిల్లి అంజనేయులు కనకుంట లక్ష్మయ్య ఈర్లపల్లి నరసింహ ఈర్లపల్లి పెంటయ్య గోదా పాండు ఈర్లపల్లి మల్లేషా గాద జయేందర్ గోదా బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

రూరల్ సీఐ రామకృష్ణారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు



కోదాడ ,అక్టోబర్ 28(తెహెల్కా న్యూస్)

కోదాడ రూరల్ సిఐ రామకృష్ణారెడ్డి ని కోదాడ పట్టణ బిజెపి పార్టీ నాయ కులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ప్రజాస్వామ్యాన్ని రక్షించాలి, యువత చెడు అలవాట్లకి, మద్యంపానకి, దూరంగా ఉండాలి, డ్రగ్స్, గంజాయి కి దూరంగా ఉండాలి భారత దేశ ప్రగతిలో యువత పాత్ర చాలా గొప్పది ప్రతి ఒక్కరూ జాతీయ ఐక్యత , దేశభక్తిని చాటాల నీ కోరారు ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా ప్రవాస్ కన్వీ నర్:-జల్లా జనార్దన్ రావు , కోదాడ పట్టణ బిజెపి నాయకులు ఏపూరి సత్యరాజు మాదిగ, గుమ్మడివల్లి సోమయ్య , కనకాచారి , సాంబయ్య, కుదుమూరి ఈశ్వరరావు, ఎలమర్తి అరవిందు తదితర బిజెపి నాయ కులు పాల్గొనడం జరిగింది.

సేవాదళ్ ఆధ్వర్యంలో గాంధీభవ న్ లో రక్తదాన శిబిరం



తెహెల్కా న్యూస్ భువనగిరి28-10-2026

గాంధీ భవన్ నందు రాష్ట్ర సేవా దళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ నాయ కత్వంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ అక్టోబర్ 31 వర్ధం తి సందర్భం గా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సం దర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మా ట్లాడుతూ.ఇందిరా గాంధీ స్ఫూర్తి దేశానికి చేసిన సేవని కొనియా డారు దేశం కోసం ప్రాణాలర్పించి న ఇందిరా గాంధీ పేద వాడికి ఇండ్లు నిర్మించిన బ్యాంకులను జాతీయ చేయడం దళితులకు భూములు ఇవ్వడం ప్రధానమం త్రిగా దేశానికి ఆదర్శం.ఈ కార్య క్రమం చేయడం నాకెంతో సంతో షాన్ని అన్నారు.,ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవాదా ల్ జనరల్ సెక్రెటరీ పిట్టల బాల రాజ్ రాష్ట్ర సేవాదళ్ ఆర్గనైజర్ సామల రవీందర్ డాకూర్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర కార్యవర్గం జిల్లా అధ్యక్షులు తది తరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టభద్రుల ఎన్నికల సన్నాహక సమావేశం



తెహెల్కా న్యూస్ భువనగిరి 28-10-2026.

జిల్లా భువనగిరి బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో వరంగల్, ఖమ్మం,నల్గొండ,పట్టభద్రుల బి ఆర్ఎస్ పార్టీ భువనగిరి నియో జకవర్గస్థాయి సన్నహక సమావే శం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయ కులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఎన్నికల ఇం చార్జి కర్నె ప్రభాకర్ మాట్లాడుతూ... ప్రతి గ్రామానికి ఒక్కరు ఇంచార్జిగా ఉండి గ్రామం లో ఉన్న ఓటర్లను నమోదు చే సుకోవాలని అన్నారు. రాబోయేది మన ప్రభుత్వమే ప్రతి ఒక్కరూ బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు.

నడికుడ శివ కుమారుడిని ఆశీర్వదించిన కేఎల్ఆర్

తెహెల్కా రంగారెడ్డి జిల్లా అక్టోబర్ 28ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:



మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్,మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్), మహేశ్వరం నియోజకవర్గ ఐ.ఎన్.టి.యు.సి కార్మిక శాఖ అధ్యక్షుడు నడికుడ శివ కుమారుడి 21వ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నడికుడ శివ కుమారుడిని కేఎల్ఆర్ ఆశీర్వదించి, ఆయురారోగ్యాలతో, సుఖసం తోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తమ కుటుంబ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసి కుమారుడిని ఆశీర్వ దించిన కేఎల్ఆర్‌కు నడికుడ శివ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

అయ్యప్ప శరణుఘోష తో మార్మోగిన వివేకానంద నగర్

-కూకట్ పల్లి అయ్యప్ప ఆలయంలో భక్తిశ్రద్ధలతో మాలధారణ.

-ఒకేరోజు సుమారు 700 మంది స్వాములకు దీక్షా మాలలు

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 28

అయ్యప్ప స్వామి శరణ ఘోషతో కూకట్ పల్లి వివేకానంద నగర్ కాలనీలోని అయ్యప్ప స్వామి దేవాలయం మార్మోగింది. బుధవారం ఆలయ ప్రాం గణం అయ్యప్ప స్వాముల శరణ ఘోషలు, భక్తి గీతా లతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. పెద్ద సం ఖ్యలో భక్తులు అయ్యప్ప మాలధారణ చేసి మండల దీక్ష ను చేపట్టారు. ఆలయ ప్రధాన అర్చ కులు యోగేశ్వర శర్మ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వా ములకు మాలధారణ కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప స్వామిపై భక్తి విశ్వాసాలతో స్వాములు మాలలు ధరించి దీక్షా నియమాలను పాటించేందుకు సంకల్పి ంచారు. దీంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిట లాడింది. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు యోగే శ్వర శర్మ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మండల దీక్ష చేపట్టేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ముందుకు వస్తున్నారని తెలిపారు. అయ్యప్ప దీక్షను అత్యంత పవిత్రంగా భావించి, స్వాములు 41 రోజుల పాటు కఠినమైన నియమ నిష్ఠలు, ఆచార వ్యవహా రాలను పాటిస్తూ దీక్షను కొనసాగిస్తారని పేర్కొన్నారు. దీక్షా కాలంలో భక్తి, ఆధ్యాత్మిక చింతన, క్రమశిక్షణ, సాత్విక జీవన విధానానికి ప్రాధాన్యతనిస్తూ స్వాములు అయ్యప్ప స్వామి అనుగ్రహం కోసం ఆరాధిస్తారని పేర్కొన్నారు. బుధవారం సుమారు 700 మంది అయ్యప్ప భక్తులు మాలధారణ చేసినట్లు యోగేశ్వర శర్మ వెల్లడించారు.




బంగారం ధరలు


manepally®
Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP
Google play App Store
GOLD & SILVER RATES

24 kt	₹	1,43,950	10gms
22 kt	₹	1,31,950	10gms
SILVER	₹	2,02,900	1kg

Contact: 6309 111299 | 99120 10888

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ముగ్గురికి మూడు రోజుల జైలు శిక్ష: కోదాడ కోర్టు తీర్పు

నడిగూడెం: అక్టోబర్ 28(తెహెల్కా న్యూస్)

నడిగూడెం మండల పరిధిలో పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన ముగ్గురు వాహనదారులకు కోదాడ కోర్టు బుధవారం (ఈరోజు) మూడు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చిందనీ నడిగూడెం ఎస్ఐ తేజస్విని తెలిపారు. ఎస్సై తేజస్విని తెలిపిన వివరాల ప్రకారం... నడిగూడెం మండల పరిధిలో ఇటీవల పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారనీ. ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ముగ్గురు నిందితులను పోలీసులు ఈరోజు కోదాడ మేజిస్ట్రేట్ (జడ్జి) ఎదుట హాజరుపరిచారు. నిందితులపై మోప బడిన నేరారోపణలు రుజువు కావడంతో, జడ్జి వారికి మూడు రోజుల చొప్పున జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. అనంతరం నిందితులను శిక్ష నిమిత్తం జైలుకు తరలించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ... మద్యం సేవించి వాహ నాలు నడపడం చట్టరీత్యా నేరమని, దీనివల్ల రహ దారి ప్రమాదాలు జరిగి అమాయకుల ప్రాణాలు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నడిగూడెం మండల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరం తరం కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘిస్తే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. వాహనదారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి పోలీసులకు సహకరించాలని వారు కోరారు.



జవహర్‌నగర్ డంపింగ్ యార్డును తరలించాలి ఈటల రాజేందర్ పాదయాత్రకు బీజేపీ నాయకుల సంఘీభావం

కుత్బుల్లాపూర్ : అక్టోబర్ 28 : తెహెల్కా న్యూస్

కుత్బుల్లాపూర్ జవహర్‌నగర్ డంపింగ్ యార్డును తరలించాలని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ చేపట్టిన పాద యాత్రకు సంఘీభావంగా కుత్బుల్లాపూర్ 285వ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కట్టా కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ పాదయాత్రలో మేడ్చల్ జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి శ్రీధర్ వర్మ, 284వ డివిజన్ అధ్యక్షులు శ్రీ సునీల్, డివిజన్ ఉపాధ్యక్షులు సానబోయిన సుజాత, చంద్రకళ, మహిళా మోర్చా నాయకులు గాజుల లక్ష్మి, మల్లీశ్వరి, డివిజన్ ప్రధాన కార్యదర్శులు నరసిం హాచారి, కృష్ణయ్య, రాజశేఖర్, వసంత్ విమేశ్, అనిల్, విష్ణుష్, నాగ శ్రీనివాస్, రేవంత్ గుప్తా తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డు సమస్యతో ప్రజలు ఎదుర్కొం టున్న ఇబ్బందుల పరిష్కారానికి చేపట్టిన ఈ పాద యాత్రకు తమ సంపూర్ణ మద్దతు, సంఘీభావం ప్రకటించారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా డంపింగ్ యార్డును తరలించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు బీజేపీ నాయకులు.



అర్హులైన పట్టభద్రులంతా ఓటర్లుగా నమోదు ప్రక్రియ వేగవంతగా చేసుకోవాలి

- బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ , దుండిగల్ బీఆర్ఎస్ సర్కిల్ ప్రెసిడెంట్ సంజీవ రెడ్డి

కుత్బుల్లాపూర్ : అక్టోబర్ 28 : తెహెల్కా న్యూస్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ దుండిగల్ డివిజన్ శంభీపూర్ కేవీఆర్ కాలనీలోని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారాస అభ్యర్థి విజయానికి కాలనీ సభ్యులు, పార్టీ నాయకులు కృషి చేయాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ , దుండిగల్ సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మద్దికుంట సంజీవరెడ్డి తెలిపారు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కెవిఆర్ కాలనీ నాయకులు కాలని సభ్యుల నమోదు ప్రక్రియ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. అర్హులైన పట్ట భద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా కార్యకర్తలు అవగాహన కల్పించాలన్నారు ఈ కార్యక్ర మంలో కెవిఆర్ కాలనీ ప్రెసిడెంట్ శ్రీశైలం యాదవ్, బీఆర్ఎస్ యువ నాయకులు శ్రీశైలం యాదవ్, కాలనీ సభ్యులు కృష్ణా రావు, తిరుపతి రెడ్డి, ధర్మా రావు, నరసింహ, ఇంద్రసేన, వేణు, రాంబాబు, రామారావు, రాంచందర్ రావు, శ్రీదేవి, సీనివాసమ్మ విజయ, కృష్ణవేణి, మరియు తదితరులు పాల్గొన్నారు...



ఏసీబీకి చిక్కిన మిర్‌చౌక్ ఇన్‌స్పెక్టర్, హోమ్ గార్డ్

అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్ తెహెల్కా న్యూస్

హైదరాబాద్‌లోని మిర్‌చౌక్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఇన్‌స్పెక్టర్ (AO-1) మరియు హోమ్ గార్డ్ (AO-2) ఏసీబీ కి పట్టుబడ్డారు. హైదరాబాద్‌లోని మిర్‌చౌక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్, ఎం. కొండల్ రావు (AO-1), ఫిర్యాదుదారుని వద్ద రూ. 6,00,000 లంచం డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా, అదే పోలీస్ స్టేషన్‌కు చెందిన హోమ్ గార్డ్, అబిద్ అలీ (AO-2) ద్వారా రూ. 3,00,000 లంచం మొత్తాన్ని స్వీకరిస్తుండగా, ఏసీబీ (సిటీ రేంజ్-1 యూనిట్) అధికారులు వారిని పట్టుకున్నారు. అధికారికంగా సహాయం చేసినందుకు, అనగా, ఫిర్యాదుదారుని తండ్రిపై నమోదైన కేసును మూసివేయడం, బలవం తపు చర్యలను నివారించడం, మరియు భవిష్యత్తుకు మద్దతు ఇవ్వడం వంటి వాటి కోసం.AO-2 స్వాధీనంలో నుండి రూ.3,00,000/- విలువైన కలుషితమైన లంచం స్వాధీనం చేసుకోబడింది. ఈ విధంగా, AO-1 & AO-2 అక్రమ ప్రయోజనం పొందడానికి తమ విధుల ను సక్రమంగా, నిజాయితీ లేకుండా నిర్వర్తి ంచారు. అందువల్ల, AO-1 & AO-2 లను అరెస్టు చేసి, జ్యుడిషియల్ రిమాండ్ కోసం నాంపల్లిలోని SPE & ACB కేసుల ప్రిన్సిపల్ స్పెషల్ జడ్జి ముందు హాజరు పరచడం జరుగు తోంది. కేసు దర్యాప్తులో ఉంది. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదు దారుని వివరాలు గోప్యంగా ఉంచబడ్డాయి.



సెల్ ఫోన్ నంబర్-1064 (టోల్ ఫ్రీ నంబర్):

ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేసిన సందర్భంలో, చట్ట ప్రకారం చర్య తీసుకోవడానికి ప్రజలు ACB టోల్ ఫ్రీ నంబర్, అనగా 1064ను సంప్రదిం చవలసిందిగా కోరడమైనది. ACB తెలంగాణను కూడా సంప్రదించవచ్చు. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లైన వాట్సాప్ (94404 46106), ఫేస్‌బుక్ (తెలంగాణ ఏసీబీ), మరియు ఎక్స్ (ఎక్స్/పూర్వపు ట్విట్టర్ తెలంగాణ ఏసీబీ) ద్వారా సంప్రదించడం జరిగింది. తెలంగాణ ఏసీబీని సంప్రదించడానికి, ఏసీబీ క్యూఆర్ కోడ్ అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో మరియు ప్రముఖ బహిరంగ ప్రదేశాలలో కూడా ప్రదర్శించబడింది. బాధితుడు/ ఫిర్యాదుదారుడి పేరు మరియు వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.

గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదుపై బీజేపీ సమీక్ష

-ఓటర్ల నమోదు ప్రక్రియపై వీరేందర్‌గౌడ్ ఆరా

-ఎమ్మెల్సీ ఎన్నికలపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 28,



మహబూబ్‌నగర్ రంగారెడ్డి హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. వీరేందర్‌గౌడ్ సూచించారు. శేరిలిం గంపల్లి నియో జకవర్గ ఎన్నికల ఇన్‌ఛార్జిగా ఆయన నియమితులైన నేపథ్యంలో, ఉమ్మడి వివేకా నంద నగర్ డివిజన్ పరిధిలోని బాగ్ అమీర్ లో డివిజన్ అధ్యక్షుడు ఎన్. వంశీరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. నియోజ కవర్గ ఇన్‌ఛార్జి రవికుమార్ యాదవ్‌తో కలిసి ఓటర్ల నమోదు పురోగతిని సమీక్షించారు. అనంతరం పార్టీ నాయకులతో సమావేశమై ఎన్నికల సన్నద్ధత, ఓటర్ల నమోదుపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురభి రవీందర్‌రావు, మహి పాల్‌రెడ్డి, స్రవంతి, భాస్కర్‌రెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శులు రేపన్ రాజు, వేణు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల వారోత్సవాలు సందర్భంగా జనగామలో రక్తదాన శిబిరం

-జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ ఐపీఎస్



(జనగామ అక్టోబర్ 28 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)

జనగామ జిల్లా కేంద్రంలోని కామాక్షి ఫంక్షన్ హాల్ లో పోలీస్ అమరవీరుల స్మారక దినోత్సవం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ ఐపీఎస్ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు అనంతరం డిసిపి రాజమహేంద్ర నాయక్ మీడియాతో మాట్లాడుతూ అమరవీరుల స్మారక దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరానికి పలు మండలాల నుంచి అత్యధికంగా యువకులు శ్రామికులు అలాగే జనగామ మున్సిపాలిటీ నుండి స్థానిక కౌన్సిలర్లు క్యాబ్ డ్రైవర్లు ఆటో డ్రైవర్లు పెద్ద ఎత్తున రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు మొత్తం 140 యూనిట్ల రక్తాన్ని సేకరించారు పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రక్త దానము ద్వారా ప్రాణాలను కాపాడేందుకు ముందుకు వచ్చిన యువతకు సర్పంచులకు పోలీస్ సిబ్బంది అభినం దనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనగామ సిఐ సత్యనారాయణ రెడ్డి ఎస్ఐలు పోలీస్ సిబ్బంది కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

బి. ఆర్. స్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎంఎల్సి శంబీపూర్ రాజు

కుత్బుల్లాపూర్ : అక్టోబర్ 28 : తెహెల్కా న్యూస్



కుత్బుల్లాపూర్ బి ఆర్ స్ పార్టీ యువ నాయకులు పుట్టినరోజు సంద ర్భంగా ఆయనకు శు భాకాంక్షలు తెలియజేసిన మేడ్చల్ జిల్లా బిఆర్స్ పార్టీ ఇంచార్జి ఎం ఎల్ సి శంబీపూర్ రాజు ఈ సందర్భంగా అయన మాట్లా డుతూ యువ నాయకుడు శ్రీనివాస్ ప్రతి పార్టీ కార్యక్రమంలో చురుగ్గ పలుకొనే వేక్తి శ్రీనివాస్ కు హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలియచేస్తున్నాను అన్నారు ప్రతి ప్రజల సమస్యల పోరాడే వెక్తికీ ఆ అయ్యప్ప స్వామి దీవెనలు ఎల్లవేళలా తనపై ఉండాలి ఇలాంటి పుట్టిన రోజులు ఇంకా ఎన్నో ఘనంగా జరువుకోవాలిఅని కోరారు.

11వ వార్డులో రూ.4 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం

-మురికి కాలువ నిర్మాణాన్ని ప్రా రంభించిన చైర్ పర్సన్ తంగళ్ల పల్లి శ్రీవాణి రవికుమార్



తెహెల్కా న్యూస్ భువనగిరి 28-10-2026.

మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులోమౌలిక వసతుల కల్పన లో భాగంగా రూ.4.00 లక్షల వ్య యంతో చేపట్టనున్న అంతర్గత మురికి కాలువ నిర్మాణ పనుల కు మున్సిపల్ చైర్ పర్సన్ తంగ ళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ కొబ్బ రికాయ కొట్టి ఘనంగా ప్రారంభిం చారు.15వఆర్థిక సంఘంనిధుల నుండి ఈ నిధులను మంజూరు చేసిన ట్లు చైర్ పర్సన్ తెలిపారు.ఈసం దర్భంగా ఆమె మాట్లాడుతూ.. భువనగిరి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం.ప్రతి వార్డులో ప్రజల కు అవసరమైన మౌలిక వసతు లు కల్పిస్తున్నాం.11వ వార్డులో మురికి కాలువ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడుతున్న విషయం నా దృష్టికి వచ్చింది.వెంటనే స్పందించి రూ.4 లక్షలు మంజూరు చేయించాం. పనులను నాణ్యత తో త్వరితగతిన పూర్తి చేస్తాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ గంజి శ్రీవాణి గణేష్ మాట్లాడుతు.. చైర్ పర్సన్ సహ కారంతో వార్డులో అనేక అభివృ ద్ధి పనులు చేపడుతున్నామని, తమ వార్డు సమస్యను పరిష్క రించిన చైర్ పర్సన్ తంగళ్ళ పల్లి శ్రీవాణి కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్,MAE,ము న్సిపల్ సిబ్బంది,స్థానిక నాయకు లు,వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాలువ నిర్మాణ ప నులు ప్రారంభంకావడంతో వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం



ఎల్బీనగర్,అక్టోబర్ 28,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

హైదరాబాద్ –రంగారెడ్డి –మహబూబ్ నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి. ఎల్బీనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హయత్ నగర్ డివిజన్ పరిధిలోని రంగనాయకుల గుట్ట వద్ద జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని,ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. పట్టభ ద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని సూచించారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి,డివిజన్ అధ్యక్షులు చెన్నగోని శ్రీధర్ గౌడ్,గుడాల మల్లేష్, భాస్కర్ సాగర్, ప్రదీప్, స్కైలాబ్, రాకేష్, వెంకటేష్, రవి, రాజు, మధు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

73వ,అంతర్ జిల్లాల మహిళ కబడ్డీ టోర్నమెంట్

-ముఖ్యఅతిథిగా పాల్గొని టోర్నమెంట్ ప్రారంభించిన-- అశ్వరావుపేట శాసనసభ్యులు ఆది నారాయణ.



ఎల్బీనగర్,అక్టోబర్ 28,తెహెల్కా న్యూస్ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

73వ అంతర్ జిల్లాల మహిళ కబడ్డీ టోర్నమెంట్ ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో జరుగుతున్నటువంటి టోర్నమెంట్ కి ముఖ్యఅతిథిగా మరియు టోర్నమెంట్ ప్రారంభించిన అశ్వరావుపేట శాసనసభ్యులు ఆది నారాయణ మరియు తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మరియు ఇంటర్నేషనల్ కబడ్డీ ప్లేయర్ మరియు మాజీ తెలుగు టైటాన్స్ కబడ్డీ ప్లేయర్ ప్రో కబడ్డీ ప్లేయర్ మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఇబ్రహీంపట్నం మద్ది మహేందర్ రెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ మరియు తెలంగాణ రాష్ట్ర పోస్టల్ డిపార్ట్మెంట్ హెడ్ కోచ్ మరియు తెలుగు టైటాన్స్ మాజీ కోచ్ సుర్వి వెంకటేష్ గౌడ్ మరియు మహబూబ్నగర్ కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కురుమూర్తి గౌడ్, మరియు కొత్తగూడెం జూన్ సెక్రటరీ స్వాతిముత్యం, మరియు సిద్దిపేట జూన్ సెక్రెటరీ శివకుమార్ మరియు తెలంగాణ షాట్స్(ఎన్ ఐ ఎస్)కోచ్ జ్యోతిశ్వర్ రెడ్డి, మరియు పోస్టల్ డిపార్ట్మెంట్ సరి రామ్, కబడ్డీ సంఘ బాధ్యులు కబడి ఆఫీసర్స్ పాల్గొని క్రీడాకారులను అభినందించడం జరిగింది.

టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కలిసిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ : అక్టోబర్ 28 : తెహెల్కా న్యూస్

నవంబర్ 1తేదీన ఢిల్లీ రాంలీల మైదానం ధర్నాకు కుత్బుల్లాపూర్ నుండి 150 మంది సీనియర్ నాయకులు, కార్యకర్తలు జాబితాను అందజేసిన కొలన్ హన్మంత్ రెడ్డి, నర్సి రెడ్డి భూపతి రెడ్డి ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ఆధ్వర్యంలో నవంబర్ 1వ తేదీన ఢిల్లీలోని చారిత్రాత్మక రాంలీల మైదానంలో భారీ ఎత్తున జరగబోయే ఓట్ బచావో దేశ్ బచావో ధర్నా కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి భారీగా క్యాడర్ తరలివెళ్తోంది ఈ ధర్నాను విజయవంతం చేసేందుకు కుత్బుల్లా పూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మరియు టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సిరెడ్డి భూపతి రెడ్డి ఆధ్వర్యంలో ముమ్మర ఏర్పాట్లు చేస్తునా న్నరు.ఈ క్రమంలో నియోజకవర్గం నుండి ఢిల్లీ ధర్నా లో పాల్గొనడానికి వెళ్తున్న 150 మంది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ముఖ్య కార్యకర్తల అధికారిక పేర్ల జాబితాను (లిస్ట్) నాయకులు సిద్ధం చేశారు ఈ లిస్ట్ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మరియు టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్స భూపతి రెడ్డి కలిసి టీపీసీసీ అధ్యక్షులు గౌరవనీయులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి అందజేశారులి. ఈ సంద ర్భంగా నియోజ కవర్గంలో పార్టీ బలో పేతం, ఢిల్లీ ధర్నాకు సంబంధించిన ఏర్పాట్లపై టీ ో సీసీ అధ్యక్షు లతో వారు చర్చించారు కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నుండి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఏఐసీసీ పిలుపునిచ్చిన ధర్నాను విజయ వంతం చేస్తామని ఈ సందర్భంగా నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరియు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ ఏసీబీ కి చిక్కారు



అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్ తెహెల్కా న్యూస్

హైదరాబాద్ నగరం, బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు చెందిన సబ్-ఇన్స్పెక్టర్ ఏసీబీకి పట్టుబడ్డారు. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సబ్-ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తున్న కొట్టూరు విజయ్ అనే అధికారిపై నేరపూరిత దుష్ప్రవర్తనకు సంబంధించి కేసు నమో దైంది. కోర్టు ద్వారా బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు వచ్చిన క్రైమ్ నంబర్లు 524/2024, 525/2024 కేసులకు సంబంధించి, ఫిర్యాదుదారుడిని అరెస్టు చేయకుండా ఉండేందుకు, అలాగే సీఆర్‌పీసీ (Cr.P.C.) సెక్షన్ 41-A కింద నోటీసులు జారీ చేసి, వాటికి ఫిర్యాదుదారుడు ఇచ్చిన సమాధానాలను స్వీకరించేందుకు, మరియు భవిష్యత్తులో ఈ వ్యవహారానికి సంబంధించి ఎటువంటి కొత్త కేసులు నమోదు కాకుండా చూసేందుకు---ఈ అధికారిక పనుల కోసం సబ్-ఇన్స్పెక్టర్ మొదట రూ. 10,00,000 (పది లక్షల రూపాయలు) లంచం డిమాండ్ చేశారు. ఆ తర్వాత చర్చల అనంతరం, లంచం మొత్తాన్ని రూ. 1,00,000 (ఒక లక్ష రూపాయలు)కు తగ్గించి, ఆ మొత్తాన్ని తీసుకు నేందుకు అంగీకరించారు. ఈ విధంగా, సబ్-ఇన్స్పెక్టర్ తన అధికారిక విధులను నిర్వహిం చేటప్పుడు అక్రమంగా, నిజాయితీ లేకుండా వ్యవహ రించి, తనకు అక్రమ ప్రయోజనం చేకూర్చుకోవాలని ప్రయత్నించారు. దీనితో, సదరు అధికారిని నాంపలి ్లోని ఎస్‌పీఈ & ఏసీబీ కేసుల ప్రత్యేక న్యాయస్థానం (I Addl. Special Judge) ముందు హాజరుపరిచి, జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. ప్రస్తుతం ఈ కేసుపై విచారణ కొనసాగుతోంది. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారుడి వివరాలను గోప్యంగా ఉంచారు.

సెల్ ఫోన్ నంబర్ - 1064 (టోల్ ఫ్రీ నంబర్):

ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేసిన ట్లయితే, ప్రజలు ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ '1064'కు కాల్ చేసి సమాచారం అందించాలని కోరడమైనది. దీని ద్వారా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. తెలంగాణ ఏసీబీ ని సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లైన వాట్సాప్ (94404 46106), ఫేస్‌బుక్ (Telangana ACB) , ఎక్స్ (X/గతంలో ట్విట్టర్ - @Telangana ACB) ద్వారా సంప్రదించవచ్చు. అలాగే, ప్రభుత్వ కార్యాల యాల్లో మరియు ప్రముఖ బహిరంగ ప్రదేశాల్లో ఏసీబీకి సంబం ధించిన క్యూఆర్ కోడ్ (QR Code) అందుబాటులో ఉంచబడింది. ఫిర్యాదుదారుని పేరు, వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.

పట్టభద్రులారా మీ ఓటు హక్కును నమోదు చేసుకోండి

-బిజెపి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్

తెహెల్కా న్యూస్ భువనగిరి 28-10-2026.



భారతీయ జనతా పార్టీ జిల్లా అ ధ్యక్షులు అశోక్ గౌడ్ ఆధ్వర్యం లో పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమం భువనగిరి పట్టణం కళాశాలలు స్కూల్లలో నిర్వహిం చడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి తూర్పుపల్లి రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ... త్వరలో జరగ నున్న వరంగల్,ఖమ్మం,నల్గొండ పట్ట భద్రుల శాసనమండలి ఎన్ని కల్లో ఓటు వేయడానికి అర్హులైన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని భారతీ య జనతా పార్టీ కోరుతోంది. తెలంగాణలో నిరుద్యోగులు, యువత,పట్టభద్రులకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వాల నుప్రశ్నిం చడానికి ప్రజా స్వామ్యం లో ఓటు ఒక శక్తివంతమైన ఆ యుధం. గతంలో బీఆర్ఎస్, ప్ర స్తుతం కాంగ్రెస్ ప్రభుత్వాల పాల నలో తమకు జరిగిన అన్యాయా లు,నెరవేరని హామీలపైప్రజాస్వా మ్యబద్ధంగా తమ అభిప్రాయా న్ని వ్యక్తంచేసే అవకాశాన్ని పట్ట భద్రులు సద్వినియోగం చేసుకోవాలి.ఓటరు నమోదు చివరి తేదీ నవంబర్ 6 కాబట్టి, అర్హులైన పట్టభద్రులందరూ చివరి తేదీ వరకు వేచి చూడకుండా వెంటనే తమ ఓటును నమోదు చేసుకో వాలి.మీ హక్కును కాపాడుకోం డి.ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగ స్వాములు కండి. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్య క్షులు జాయినపల్లి శ్యాంసుందర్ రెడ్డి,పట్నం శ్రీనివాస్,కపిల్,జనగాం నరసింహ చారి,ఎండి మహ మూద్,రాళ్ల బండి కృష్ణ చారి, దెయ్యాల కుమారస్వామి,ప్రవీణ్ రెడ్డి, ప్రేమలత సాయి,కానుకుం ట్ల రమేష్,పెంట బోయిన నాగరా జు,మహేష్ యువ మోర్చా నా యకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని రద్దు చేయాలి

-ఏఐటీయూసీ

తెహెల్కా న్యూస్ భువనగిరి 28-10-2026.



మధ్యాహ్న భోజన పథకంలో సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని రద్దు చేసి, పాత పద్ధతిలోనే పాఠశాల ల్లో వంటలు నిర్వహించేలా చర్య లు తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బోలగాని సత్య నారాయణ,జిల్లా ప్రధాన కార్యద ర్శి ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం ఏఐటీ యూసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని రద్దు చేయాల ని భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం సమర్పించ డానికి వెళ్లగా అక్కడ ఎమ్మెల్యే మరియు పిఏ అందు బాటులో లేకపోవడంతో స్వీపర్ కు వినతి పత్రం సమర్పించి నిర సన తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా సత్యనారాయణ ఇమ్రాన్ మాట్లాడుతూ. 2023--24 సంవత్సరాలకు సం బంధించిన 9 నెలల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చే యాలని,పెండింగ్ బిల్లులను జిల్లాల వారీగా విడుదల చేయ డంతో పాటు,వంట కార్మికులకు ఎన్నికల సంద ర్భంగా ప్రకటించి న రూ.10,000 గౌరవ వేతనాన్ని అమలు చేయాలని,వంట కార్మి కులకు కోడి గుడ్లు, గ్యాస్, నిత్యా వసర వస్తువులను ప్రభుత్వమే సరఫ రాచేయాలని,అలాగే వంట కార్మికులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, గతంలో అ ల్పాహారం చేసిన బిల్లులు,పారి తోషిక బకాయిలను చెల్లించాల ని,ప్రధాన బీమా పథకాన్ని అమ లు చేయాలని, కార్మికులను రాజ కీయ కాం ాలతో తొలగించకుం డా చర్యలు తీసుకోవాలని,ప్రతి విద్యార్థికి మెస్ ఛార్జీ రూ.25 చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి సామల శోభన్ బాబు,మధ్యాహ్న భోజనం పథ కం జిల్లా ప్రధాన కార్యదర్శి ముం తాజ్ బేగం,నాయకులు సామల పద్మ,మహేశ్వరి,అరుణ,లలిత, నిర్మల, వీరస్వామి, పుష్ప,అండా లు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేం దుకు జల సంరక్షణపై 9వ తరగ తి విద్యార్థులతో జిల్లా వ్యాప్తంగా ప్రాజెక్ట్ వర్క్.జిల్లాలోని 189 పాఠశాలల విద్యార్థుల భాగస్వామ్యం తో గ్రామస్థాయిలో ఇంకుడు గుంతల పరిశీలన, నీటి పొదుపు పై అవగాహన







తెహెల్కా న్యూస్ భువనగిరి 28-10-2026.

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నీటి వనరుల సంరక్షణ,వర్షపు నీటినిల్వ, భూగర్భ జలాల పెంపు నీటి పొదుపుపై అవగాహన కల్పించేందుకుజిల్లాలోని ఉన్నత పాఠశాలలు ఉన్న గ్రామాల్లో 9వ తరగతి విద్యార్థులతో అక్టోబర్ 28న ప్రత్యేక ప్రాజెక్ట్ వర్క్ నిర్వ హించారు.జిల్లాలోని 189 పాఠశాలల ప్రధా నోపాధ్యాయులు,కేజీబీవీ ప్రత్యే క అధికారులు ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. విద్యార్థులను బృందాలుగా విభ జించి,ప్రతి బృం దానికి ఒక ఉపా ధ్యాయుడిని తోడుగా నియమిం చి గ్రామాల్లోని ఇంకుడుగుంతలు వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాల ను పరిశీలించేందుకు పంపించా రు.ఈ కార్యక్రమానికి గ్రామకార్య దర్శుల సహకారం కూడా తీసు కున్నారు.

-ప్రాజెక్ట్ వర్క్‌లో భాగంగావిద్యార్థ లు పరిశీలించిన అంశాలు

ఇంకుడు గుంతల వల్ల కలిగే ప్ర యోజనాలు,భూగర్భ జలాల పెంపులో వాటిప్రాధాన్యం.గ్రామం లో ఏర్పా టు చేసిన ఇంకుడు గుంతల సంఖ్య.సక్రమంగా పని చేస్తున్న ఇంకుడు గుంతలు,మర మ్మతులు అవసం ుమైన గుంతల వివరాలు.ఇంకుడుగుంతల నిర్వ హణ తీరు,వాటి ప్రస్తుత స్థితి. ఇంకుడు గుంతల నిర్వహణ బా ధ్యతలు చేపడు తున్న వ్యక్తులు లేదా సంబంధిత సంస్థల వివరా లు.గ్రామంలో నీటి వినియోగం, నీటి వినియోగ విధానాలు.నీటి పొదుపు కోసం గ్రామం లోచేపడు తున్న చర్యలు.గ్రామంలో నీటి ల భ్యత,నీటి అవసరాలను తీర్చేం దుకు అనుసరిస్తున్న విధానాలు. గ్రామస్థులకు నీటి పొదు పు, విద్యుత్ పొదుపు,నీటి వనరుల సంరక్షణపై అవగా హన కల్పించడం. విద్యా ర్థులు క్షేత్రస్థాయిలో పరిశీ లించిన వివరాల ఆధారం గానివేదికలను తయారు చేశారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యా యులు, కేజీబీ వీ ప్రత్యేక అధికారులు విద్యార్థు లకు అవసరమైన సూచనలు, సలహాలు అందించారు. సెక్టోరి యల్ అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాలొ న్నారు. గ్రామ కార్యదర్శులు క్షేత్రస్థాయి పరిశీల నకు సహకరించారు. ఈ ప్రాజెక్ట్ వర్క్ ద్వారా విద్యా ర్థులకు గ్రామస్థాయిలో నీటి సంరక్ష ణ నిర్మాణాల పనితీరు, వాటి ని ర్వహణ,భూగర్భజలాల పునర్భ రణ అవ సరంపై ఆచరణాత్మక అవగాహన కలిగింది. విద్యా ర్థులు తమకు టుంబ సభ్యు లు, గ్రామ ప్రజలకు నీటిని పొదు పుగా వినియోగించుకోవాల్సిన ఆవశ్యక తనువి వరించేలా ప్రోత్సహించారు. ఎల్‌నినో ప్రభా వం నేపథ్యంలో నీటి లభ్యతను మెరుగుపరచ డానికి వర్షపు నీటిని ఒడిసిపట్ట డం,ఇంకుడు గుంతలను సక్ర మంగా నిర్వహించడం, అవసర మైన చోట మరమ్మతులు చేప ట్టడం, నీటిని వృథా చేయకుండా వినియోగించడం అత్యంత ముఖ్య మని జిల్లా యంత్రా ంగం పేర్కొంది. విద్యార్థులను జల సంరక్షణ రాయ బారులుగా తీర్చిదిద్దడం ద్వారా గ్రామ స్థాయిలో నీటి పొదు పుపై అవగాహన పెంపొందించ డంతో పాటు, భవిష్యత్తు తరాల కు నీటి భద్రత కల్పించే దిశగాఈ కార్యక్రమం దోహదపడుతుంది.

మున్నూరు కాపుల జనాభా తగ్గింపుపై కుట్ర!

-అవమానాన్ని సహించం.. సభ్యత్వ నమోదుతో బలం నిరూపిస్తాం

-సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవయ్య పటేల్

నల్గొండ, అక్టోబర్ 28(తెహెల్కా న్యూస్):

మున్నూరు కాపుల జనాభా లెక్కల్లో కోత విధించడంపై తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవయ్య పటేల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు ఆవిష్కరణ కార్యక్ర మంలో ఉపాధ్యక్షులు సైదయ్య పటేల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లపల్లి వెంకట ేశ్వర్లు సభ్యత్వ నమోదు క్యూఆర్ కోడ్ పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 45 లక్షలుగా ఉన్న మున్నూరు కాపుల జనాభాను 28 లక్షలకు తగ్గించారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా తమ జనాభా ప్రాతినిధ్యాన్ని తగ్గించిందని విమర్శించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల హామీని నమ్మి కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చామని, అయితే మున్నూరు కాపులకు తగిన ప్రాతినిధ్యం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిణా మాలను కుల సమాజానికి జరిగిన అవమానంగా భావిస్తున్నామని పేర్కొన్నారు.

-సభ్యత్వ నమోదుతో బలం చాటాలి

రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సభ్యత్వ నమోదు చేపట్టినట్లు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లపల్లి వెంకటేశ్వర్లు తెలిపారు. www.munnurukapusangam.org వెబ్‌సైట్, క్యూఆర్ కోడ్ ద్వారా ప్రతి మున్నూరు కాపు సభ్యత్వం తీసుకోవాలని పిలుపునిచ్చారు. తద్వారా తమ జనాభా



బలాన్ని అన్ని రాజకీయ పార్టీలకు తెలియజేయవచ్చన్నారు.గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో కమిటీల ఏర్పాటు చేపట్టామని,తొలుత ఐదుగురితో తాత్కాలిక కమిటీలు నియమించి, అనంతరం పూర్తిస్థాయి కమిటీలను ప్రకటి స్తామని వెల్లడించారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలో 4 నుంచి 5 లక్షల మంది, సూర్యాపేట జిల్లాలో 2 లక్షల మంది మున్నూరు కాపులు ఉన్నారని తెలిపారు. యువతను ముందుండి నడిపిస్తూ, పెద్దల సలహాలతో సంఘాన్ని బలోపేతం చేస్తామన్నారు.బీసీ,మైనార్టీ సంఘాలు ఐక్యంగా పనిచేసినప్పుడే లక్ష్యాలను సాధించగలమని పేర్కొంటూ, ప్రతి మున్నూరు కాపు సభ్యత్వ నమోదులో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. సంకురి వెంకటనారాయణ, రాళ్లపల్లి ప్రసన్నకుమార్ వాసంశెట్టి సైదులు గాజుల శ్రీనివాస్ కుప్పగిరి వెంకటేశ్వర్లు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంకూరి అనంత రాము లు తొట్ల నాగేశ్వరరావు దాసరియాల లింగయ్య నాయుడు సాలాదిగిరి గుంటూల అమరయ్య వాసంశెట్టి సైదులు తదితరులు పాల్గొన్నారు

జవహర్‌నగర్ డంపింగ్ యార్డు తరలింపు కోసం ఈటల రాజేందర్ పాదయాత్రలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు



కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 28

జవహర్‌నగర్ డంపింగ్ యార్డును తరలించాలని డిమాండ్ చేస్తూ మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఆధ్వర్య ంలో నిర్వహిస్తున్న పాదయాత్ర రెండవ రోజు కార్యక్ర మంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర రావు కూకట్‌పల్లి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కి సంఘీభావం తెలియజేస్తూ, ఆయనతో కలిసి పాదయాత్రలో పాల్గొని డంపింగ్ యార్డు పరిసర ప్రాంతాల ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలను, వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. డంపింగ్ యార్డు కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలి

ంచి, బాధితుల ఆవేదనను తెలుసుకోవడంలో ఈ పాద యాత్ర కీలకంగా నిలిచింది. రెండవ రోజు పాదయాత్రలో భాగంగా అన్నోజీగూడ, ఘట్కేసర్, యమ్నంపేట్, ఇస్మాయిల్ ఖాన్ గూడ, రాంపల్లి, కరీంగూడ, రాంపల్లి దాయారా, కీసర తదితర ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసు కున్నారు.ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజ కవర్గానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఈటల రాజేందర్ కి తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, స్థానికుల జీవన ప్రమా ణాలకు సంబంధించిన సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజల పక్షాన నిలుస్తూ నిర్వహిస్తున్న ఈ పాదయాత్రలో వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొనడం జరిగింది.

ప్రజలకు సకాలంలో బియ్యం అందేలా చర్యలు తీసుకోవాలి



-ఎంఎల్ఎస్ పాయింట్ల ఇన్‌చార్జులకు అదనపు కలెక్టర్ కె.చంద్రారెడ్డి ఆదేశాలు

తెహెల్కా రంగారెడ్డి జిల్లా అక్టోబర్ 28ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:

రంగారెడ్డి జిల్లా:ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా బియ్యం సరఫరా, పంపిణీని సకాలంలో పూర్తి చేసి,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.చంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లాలోని అన్ని ఎంఎల్ఎస్ పాయింట్ల ఇన్‌చార్జులతో నిర్వహి ంచిన సమావేశంలో బియ్యం నిల్వలు, సరఫరా, పంపిణీపై సమీక్షించారు.ప్రతి ఎంఎల్ఎస్ పాయింట్‌లో రోజువారీ బియ్యం నిల్వల వివరాలను తప్పనిసరిగా నవీకరించాలని, స్టాక్ రికార్డులు, వాస్తవ నిల్వల్లో ఎలాంటి వ్యత్యాసాలు ఉండకూడదని స్పష్టం చేశారు.ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో బియ్యానికి డిమాండ్ పెరిగే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు. బియ్యం తరలింపును నిర్ణీత గడువులోగా పూర్తి చేసి,రేషన్ దుకాణాలకు సకాలంలో సరఫరా చేయాలని ఆదేశించారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో అక్రమాలకు తావివ్వకూడదని, బియ్యం పక్కదారి పట్టించడం, స్టాక్ వివరాల్లో తప్పుడు నమోదు వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. ఎంఎల్ఎస్ పాయింట్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, నిల్వలు, రికార్డులను పరిశీలిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో డీఎం సివిల్ సప్లయ్స్ ఎస్. స్వప్న, పి. రాము (ఏఎం--అకౌంట్స్), హయత్‌నగర్--1,2,ఇబ్రహీంపట్నం, కిస్మత్‌పురా--1,2,చేవెళ్ల, షాద్‌నగర్, మహేశ్వర, ఆమనగల్ ఎంఎల్ఎస్ పాయింట్ల ఇన్‌చార్జులు పాల్గొన్నారు.

KR GROUP 101 COMPANIES నిర్వహించిన NATIONAL BUSINESS ICON AWARDS 2026 వేడుకలో ప్రత్యేక ఆకర్షణ!





ప్రముఖ సినీ నటి హెబ్బా పటేల్ ముఖ్య అతిథిగా హాజరు । వ్యాపారవేత్తలకు ఘన సత్కారం । ఉచిత ప్లాట్ అగ్రిమెంట్ల అందజేతలి ఇటీవల హైదరాబాద్ లో, :వ్యాపారవేత్తల విజయాలకు గుర్తింపు.. ప్రజల సొంత స్థలం కలను నిజం చేసుకునేందుకు కొత్త అవకాశాలు.. ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే ప్రయత్నం! ఈ లక్ష్యాలతో KR GROUP 101 COMPANIES ఆధ్వర్యంలో నిర్వహించిన National Business Icon Awards 2026 వేడుక హైదరాబాద్‌లో అత్యంత వైభవంగా జరిగింది. ప్రముఖ భారతీయ సినీ నటి హెబ్బా పటేల్ (Hebah Patel) ముఖ్య అతిథిగా హాజరైన ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, బిజినెస్ లీడర్లు పాల్గొన్నారు. తమ కృషి, ప్రతిభతో వ్యాపార రంగంలో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ప్రముఖులను అవార్డులతో ఘనంగా సత్కరించారు.

-వ్యాపారవేత్తలకు గౌరవం.. ప్రజలకు ప్రత్యేక అవకాశాలు!

ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది KR GROUP 101 COMPANIES అందిస్తున్న 0 Down Payment Free Plot Offer. ఈ ఆఫర్ ద్వారా ఉచిత ప్లాట్లు పొందిన లబ్ధిదారులకు కార్యక్రమ వేదికపై ప్లాట్ అగ్రిమెంట్లను అందజేశారు. అంతేకాకుండా, సంస్థ ప్రకటించిన ఆఫర్‌లో భాగంగా ఉచితంగా ఆల్టో కారును కూడా బహూకరించారు. KR GROUP Founder డాక్టర్ రమేష్ కావలి , CEO కవిత కావలి లబ్ధిదారులకు ప్లాట్ అగ్రిమెంట్లను అందజేసి, ఆల్టో కార్స్ బహూకరించడం ద్వారా ఈ కార్యక్రమాన్ని మరింత ప్రత్యేకంగా నిలిపారు.

-అవార్డుల వేదికపై వ్యాపార విజయాల వేడుక!

వ్యాపారవేత్తలకు తగిన గుర్తింపును అందించడం, వివిధ రంగాల ప్రముఖులను ఒకే వేదికపైకి తీసుకురావడం, వారి మధ్య పరిచయాలు మరియు వ్యాపార అవకాశాలను ప్రోత్సహించడం National Business Icon Awards 2026 ప్రధాన ఉద్దేశాల్లో భాగంగా నిలిచింది.అవార్డుల ప్రదానంతో పాటు ఉచిత ప్లాట్ అగ్రిమెంట్ల అందజేత, ఆల్టో కారు బహూకరణ వంటి కార్యక్రమాలు ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వ్యాపార రంగంలో ఎదగాలనుకునే వారికి ప్రోత్సాహం అందిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉన్న అవకాశాలను పరిచయం చేయడంపై KR GROUP 101 COMPANIES దృష్టి సారిస్తోంది.

-KR GROUP 101 COMPANIES --- వ్యాపార విజయాలకు గుర్తింపు.. కొత్త అవకాశాలకు వేదిక!

Founder డాక్టర్ రమేష్ కావలి , CEO కవిత కావలి నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమం వ్యాపారవేత్తలు, బిజినెస్ లీడర్లు, అతిథుల సమక్షంలో ఘనంగా జరిగింది. వ్యాపారవేత్తలకు గౌరవం.. విజయాలకు గుర్తింపు.. ప్రజలకు కొత్త అవకాశాలు --- ఇదే KR GROUP 101 COMPANIES ప్రత్యేకత!

‘ఓం’లో నా ఆల్టర్ ఇగోను చూస్తున్నా ఐపీఎస్ పాత్రపై సాయి పల్లవి



నటుడు ధనుష్ కథానాయకుడిగా, రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో రూపొందుతున్న భారీ యాక్షన్ చిత్రం ‘ఓం’. ఈ సినిమాలో కథానాయికగా నటిస్తున్న సాయి పల్లవి, తన పాత్రకు సంబంధించిన వివరాలు వెల్లడైన నేపథ్యంలో ఆసక్తికరంగా స్పందించింది. చిత్రంలో తాను పోషిస్తున్న ‘నిత్య రెడ్డి’ పాత్రలో తన ఆల్టర్ ఇగోను (తనలోని మరో రూపాన్ని) చూసుకుంటున్నానని ఆమె పేర్కొంది.‘ఓం’ సినిమాలో సాయి పల్లవి, నిత్య రెడ్డి అనే ఐపీఎస్ అధికారిణి పాత్రలో కనిపించనుంది. ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు చెందిన ఆమె, ఆ తర్వాత సీబీఐలో అడిషనల్ సూపరింటెండెంట్‌గా చేరి ఇంటర్‌పోల్‌తో కలిసి పనిచేస్తారు. నిజాయతీ, మేధస్సుతో చిన్న వయసులోనే ఉన్నత స్థాయికి చేరిన అధికారిగా ఆమె పాత్ర ఉంటుంది. సినిమాలో “ఆపరేషన్ ఓం”ను నడిపించేది కూడా ఆమే. ఈ పాత్రను పరిచయం చేస్తూ దర్శకుడు రాజ్‌కుమార్, సాయి పల్లవిని ‘అద్భుతమైన నటి’ అని, ‘నాయుడుపేట అమ్మాయి’ అని ప్రశంసించాడు. దీనికి సాయి పల్లవి స్పందిస్తూ, “నన్ను మరోసారి ఎంచుకున్నందుకు, ముఖ్యంగా నిత్య రెడ్డి పాత్ర కోసం ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు. ఆమెలో నా ఆల్టర్ ఇగోను చూస్తున్నాను” అని బదులిచ్చింది. ఈ భారీ యాక్షన్ చిత్రంలో మలయాళ సూపర్ స్టార్ మమ్ముట్టి ‘కార్తికేయన్’ పాత్రలో, నసీరుద్దీన్ షా మరో కీలక పాత్రలో నటిస్తున్నాడు. శ్రీలీల మరో కథానాయికగా అలరించనుంది. ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో సాగే ఈ కథలో ధనుష్ కలప కార్మికుడిగా నటిస్తున్నట్లు సమాచారం. ‘చాప్టర్ 1’ అనే ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ సినిమాకు సీక్వెల్ ఉండే అవకాశం ఉంది. ధనుష్, మమ్ముట్టి తొలిసారి వెండితెరపై కలిసి నటిస్తుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. వాస్తవానికి అక్టోబర్ 16న విడుదల కావాల్సి ఉండగా, రజనీకాంత్ ‘జైలర్ 2’ చిత్రానికి గౌరవ సూచకంగా వాయిదా వేసి, నవంబర్ 20, 2026న నూతన విడుదల తేదీగా ప్రకటించారు.



ఏఐ ప్రమాదకరం: డీప్ ఫేక్ వీడియోలపై కృతి సనన్ పోరాటం

ప్రముఖ బాలీవుడ్ నటి కృతి సనన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) దుర్వినియోగంపై న్యాయపోరాటానికి దిగారు. తన వ్యక్తిత్వ, ప్రచార హక్కులను (పర్సనాలిటీ అండ్ పబ్లిసిటీ రైట్స్) కాపాడాలంటూ ఆమె ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఏఐ టెక్నాలజీని ఉపయోగించి తన అనుమతి లేకుండా డీప్‌ఫేక్ వీడియోలు, ఫేక్ ఎండార్స్‌మెంట్లు సృష్టించకుండా అడ్డుకోవాలని ఆమె కోరారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ పురుషైంద్ర కుమార్ కౌరవ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. వ్యక్తిత్వ హక్కులకు సంబంధించిన అంశాలపై మరిన్ని వివరాలు, గత తీర్పులను సమర్పించాలని కృతి తరఫు న్యాయవాదులను ఆదేశిస్తూ, తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది. ఇటీవల ఒక కార్యక్రమంలో మాట్లాడిన కృతి సనన్, ఏఐ టెక్నాలజీ తనను తీవ్రంగా భయపెడుతోందని వ్యాఖ్యానించారు. “ఏఐ ఒక పదునైన కత్తి లాంటిది, అది ఎంత పదునుగా ఉంటే అంత ప్రమాదకరం” అని ఆమె అన్నారు. సోషల్ మీడియాలో ఏఐ ద్వారా సృష్టించిన తన ఫొటోలను రిపోర్ట్ చేయడానికి సరైన నిబంధనలు కూడా లేవని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే ఆమె కోర్టును ఆశ్రయించడం ప్రాధాన్యత సంతరించుకుంది.



PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com